

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 13, జూలై 2025 | 16 పేజీలు





# చీకటి దారుల్లో

## బిజెపి తీర్థం పుచ్చుకోవడానికి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**ఆయనను నిలదీసే రోజులు దగ్గరలో ఉన్నాయి.. కాంగ్రెస్ నేత ప్రణవ్ సంచలన వ్యాఖ్యలు..**

2 లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రజలకు అందుబాటులో ఉండి, నియోజకవర్గ బాగోగులు చూడవల్సిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసం మీడియా ముందు జనం ఉన్నప్పుడు మందిలో బిజెపి పార్టీని తిట్టడం.. హుజురాబాద్ నియోజకవర్గ విషయంలో బిజెపి అగ్రనేతలతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చీకటి దారుల్లో వెళ్తున్నాడని, ఎదో ఒక రోజు బిఆర్ఎస్ పార్టీకి ఎగనామం పెట్టి.. బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆశ్చరపడవల్సిన అవసరమేలేదని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఘాటు విమర్శలు చేసారు. శనివారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో పాల్గొన్న ఒడితల ప్రణవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఆషాడ గోరింట.. పండింది...





# అరచేతులు అదుర్స్

**అతివల మనసు దోచుకుంటున్న గోరింటాకు.. ఆసక్తి చూపుతున్న యువతులు, మహిళలు..**

**కాటారం మంథని రోడ్డులో మహిళల వేడుకలు ఘనం**

**సాంప్రదాయానికి నిలువుటద్దంగా నిలిచిన కాటారం మహిళలు..**

**చూపరులను ఆకట్టుకున్న గోరింటాకు వేడుక..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: అందానికి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తోంది గోరింటకు.. వివాహలు, శుభకార్యాలు, పండుగలకు అతీవల చేతుల్లో మెరిసిపోతుంది.. మెహందీ పెట్టుకోవడం సాంప్రాదాయంగా మారిపోయింది.. ఎన్నో రకాల కోన్స్ లభిస్తుండగా, బ్యూటీ ఫార్లలో కూడా వివిధ రకాల డిజైన్లు చేతులపై వేస్తున్నారు.. కొత్త పెళ్ళి కూతూర్లను వివిధ రకాల డిజైన్లతో మురిసి పోయే విధంగా ముస్తాబు చేస్తున్నారు. ఆషాఢ మాసంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతోంది.

2లో



2లో

# ఏసీబీ వలలో పంచాయితిరాజ్ ఏఈ జగదీష్

సీసీ రోడ్డు పనులకు లంచం తీసుకుంటుండగా




# అర్హులైన వారందరికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు



16వ పేజీలో..

◆ పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా ◆పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

# అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ యంత్రాంగం భాధ్యత : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



16వ పేజీలో..

జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న వీర్నపల్లి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ యంత్రాంగం భాధ్యత అని అన్నారు పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే కోరారు.

# బిజెపి తీర్థం పుచ్చుకోవడానికి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చీకటి దారుల్లో వెళ్తున్నారు...

## ఆయనను నిలదీసే రోజులు దగ్గరలో ఉన్నాయి.. కాంగ్రెస్ నేత ప్రణవ్ సంచలన వ్యాఖ్యలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉండి, నియోజకవర్గ బాగోగులు చూడవల్సిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసం మీడియా ముందు జనం ఉన్నప్పుడు మందిలో బిజెపి పార్టీని తిట్టడం.. హుజురాబాద్ నియోజకవర్గ విషయంలో బిజెపి అగ్రనేతలతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చీకటి దారుల్లో వెళ్తున్నాడని, ఎదో ఒక రోజు బిఆర్ఎస్ పార్టీకి ఎగనామం పెట్టి.. బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆశ్చరపడవల్సిన అవసరమేలేదని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఘాటు విమర్శలు చేసారు. శనివారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో పాల్గొన్న ఒడితల ప్రణవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక శాసనసభ్యునిగా ఆయన తన పరిధిని మరిచి, బెదిరింపులకు పాల్పడడం వల్ల ఆయనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు అయినాయని, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం పోరాటం చేస్తే.. కేసులు కాలేదని, ఆయన చేసిన తప్పిదాలను నియోజకవర్గ ప్రజలు నిలదీసి ప్రశ్నించే రోజులు దగ్గరలో ఉన్నాయని, కాంగ్రెస్ నేత ప్రణవ్ కౌశిక్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. కౌశిక్‌రెడ్డిది ఐరన్ లెగ్ అని, ఆయనకు అభివృద్ధిపై అవగాహన లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా, అందులో ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎక్కడ కూడా రాజకీయం చేయడంలేదని ప్రణవ్ స్పష్టం చేసారు. నియోజకవర్గంలో పలు గ్రామాలలో సాంకేతిక కారణాల వలన ఇందిరమ్మ ఇండ్లు ఆగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని ఎవరు అధైర్య పడవద్దని ప్రణవ్ లబ్దిదారులకు భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లలో గుడిసెల ముందు నిలబడి సీనిమా రీళ్లు తీస్తూ అవగాహన లేని మాటలు మాట్లాడడం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తగదన్నారు. నియోజకవర్గంలో కౌశిక్‌రెడ్డి పనిచేయడం మానేసి సోషల్ మీడియానే నమ్ముకుని రీల్స్ చేయడం పనిపెట్టుకున్నాడని ప్రణవ్ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కుటంబంలో ఆ పెద్ద మనిషి పాపం అనారోగ్యం పాలే ఆయన ఆచేతనంగా ఉండడం, ఆయనకు కూతురు ఒక దిక్కు, ఆయన కుమారుడు మరో దిక్కు, ఆయన ఇంట్లో మరొకరు మరోదారి వెతుక్కుంటున్నారని, ముత్తపడ్డ బిఆర్ఎస్ పార్టీ పరిస్థితిని పసిగట్టిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బిజెపి నాయకులకు దగ్గరై, రాసుకు, పూసుకు తీరుగుతున్నారని ఆయన కొద్ది రోజుల్లో బిజెపి



పార్టీలో చేరుతారని కాంగ్రెస్ నేత ప్రణవ్ జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఏ పార్టీ ఎమ్మెల్యే అయిన, సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కుల విషయంలో రాజకీయం చేయలేదని, ఒక్క ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి మాత్రమే పేద ప్రజలకు ఇచ్చే చెక్కుల విషయంలో రాజకీయం చేస్తున్నారని ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. కళ్యాణలక్ష్మి చెక్కులు, సిఎంఆర్ఎఫ్ చెక్కులు తన వద్ద ఉంచుకుని, పంపిణీ చేయడంలో తత్సారం చేయడంలో చెక్కులు కాలపరిమితి ముగిసిందని, ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఎవరు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని, డేట్ ముగిసిన చెక్కులన్నింటిని వారికి మరల రీవాలిడేషన్‌తో చెక్కులు ఇస్తామని ఒడితల ప్రణవ్ లబ్దిదారులకు భరోసా ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతుందని, ప్రతిపక్ష నాయకులు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని, ప్రజా పాలనలో పేద వర్గాలకు ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతుంటే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఓర్వలేక పోతున్నారని ప్రణవ్ దుయ్యబట్టారు. చెక్కుల పంపిణీ విషయంలో తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ సకాలంలో వచ్చిన చెక్కులు వారం రోజుల్లో అందిస్తున్న విషయాన్ని ప్రణవ్ స్పష్టం చేసారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ చైర్‌పర్సన్ తౌటం ఝాన్సిరాణి రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్, శోభన్‌బాబు, మనీష్, కృష్ణ, విజేందర్‌లతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరచేతులు అదుర్స్

*గోరింట.. పండింది... అరచేతిలో అందం..*

*అతివల మనసు దోచుకుంటున్న గోరింటాకు (మైదాకు)*

*ఆసక్తి చూపుతున్న యువతులు, మహిళలు..*

*కాటారం మంథని రోడ్డు మహిళలు గోరింటాకు వేడుకలు ఘనం*

*సాంప్రదాయానికి నిలువుటద్దంగా నిలిచిన కాటారం మహిళలు..*

*చూపరులను ఆకట్టుకున్న గోరింటాకు వేడుక..*

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

అందానికి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తోంది గోరింట (మైదాకు)... వివాహలు, !! శుభకార్యాలు, పండుగలకు అతీవల చేతుల్లో మెహందీ.... మెరిసిపోతుంది.. మెహందీ పెట్టుకోవడం సాంప్రదాయంగా మారిపోయింది.. ఎన్నో రకాల కోన్స్ లభిస్తుండగా, బ్యూటీ పార్లలో కూడా వివిధ రకాల డిజైన్లు చేతులపై వేస్తున్నారు.. కొత్త పెళ్ళి కూతూర్లను వివిధ రకాల డిజైన్ల మెహందీతో మురిసి పోయే విధంగా ముస్తాబు చేస్తున్నారు. ఆషాఢ మాసంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతోంది. కాటారం మండల కేంద్రంలోని మంథని రోడ్డు వైపున గల పలువురు మహిళలు మెహందీ (గోరింటాకు పెట్టుకోవడం) వేడుకను శనివారం నిర్వహించు కోవడంపై ఖిప్రభాతవార్తఖి పూర్తి వివరాలు సేకరించింది. ఈవేడుకలలో మహిళలు సందడి చేసి చూపరులను ఆకట్టుకున్నారు. గోరింటా వండింది.. కొమ్మా లేకుండా.. ఈపాట గతంలో ఓసినిమా లో వినుంటాం. ఈపాటలో ప్రామాణికం ఎంత ఉందో తెలియదు కానీ ఆషాడంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతుంది. సాధారణంగా మహిళలు సౌందర్యానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తుంటారు. ముఖ సౌందర్యంతో పాటు చేతులు, కాళ్ళను కూడా సింగారించుకుంటారు. ఆషాఢంలో అయితే గోరింటాకు పెట్టుకుంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో గోరింటాకు చెట్లు కనుమరుగవుతున్నాయి. గ్రామాల్లో అరుదుగా కనిపిస్తున్నాయి. దీంతో చేతులకు మైదాకు స్థానంలో రంగు ఖికోన్‌ఖిలు అందుబాటులోకి వచ్చాయి. అందమైన, ఆకర్షణీయమైన ఢీజైన్లతో చేతులనుసింగారించుకోవచ్చు.

ప్రత్యేకతలెన్నో...ఆషాఢ మాసాన్ని పురణాల ప్రకారం శూన్యమాసంగా పిలుస్తారు. ఈమాసంలో ఎలాంటి శుభకార్యాలు, ఇతర ఏరకమైన కొత్త పనులకు శ్రీకారం చుట్టరు. ఇదే మాసంలో పార్వతీదేవి చేతులకు మైదాకు పెట్టుకుందనేది నానుడి. అప్పటి నుంచి ప్రతి ఆషాఢ మాసంలో మహిళలు చేతులకు మైదాకు పెట్టుకుంటారు. మైదాకు మంచిగా పండితే మంచి మొగుడొస్తాడనే నానుడి కూడా ప్రచారంలో ఉంది. మైదాకు పెట్టుకున్న మహిళల చేతులు బాగా పండితే రుతు క్రమంలో మార్పులు యాధాస్థితికి చేరుకుంటాయని అంటారు. నాడీ వ్యవస్థ సక్రమంగా పని చేస్తుందని పండితులు చెబుతున్నారు. ఉపయోగాలెన్నో...వైజ్ఞానికం, వైద్యశాస్త్రం ప్రకారం మైదాకు(గోరింటాకు) ఏడాదికి ఒకమారు పెట్టుకుంటే మంచిది. వేసవి అనంతరం వచ్చే వర్షకాలంతో మహిళల శరీరాల్లో అనేక రకాలైనా మార్పులు చోటుచేసుకుంటాయి. అందుకే ఆషాఢ మాసంలో ఒకమారు చేతులకు గోరింటాకు పెట్టుకుంటే రుతుక్రమంతో పాటు ఎలాంటి బ్యాక్టీరియానైనా తట్టుకునే శక్తి పెరుగుతుందని వైద్యశాస్త్రం చెబుతోంది. మెదడులోని నాడీ వ్యవస్థ అరచేతికి అనుసంధానంగా ఉంటుంది. చేతి వేళ్ళకు.. అరచేతి భాగంలో మైదాకు పెట్టుకుంటే ఇతర రోగాలు ధరిచేరవని సూచిస్తున్నారు. అంతేగాకుండా శరీరంలో ఉన్న వేడిమిని కూడా తొలగిస్తుందని పలువురు తెలుపుతున్నారు. శనివారం కాటారం మంథని రోడ్డు వైపున నిర్వహించిన గోరింటాకు వేడుకల్లో మహిళలు అయిత శకుంతల, బొమ్మ సరోజన, జాడి మహేశ్వరి, బెల్లంకొండ స్వరూప, బొమ్మ దీపిక, బి.మంజుల, గైని తేజ శ్రీ, సిహెచ్. రేణుక, హెచ్.మంజుల, ఎండి హన్స, బి.మోనిక, శిరీష, వినోద, లత, మంత్రి స్వరూప, కౌసల్య, రిజ్వాన, సుజాత, ఈశ్వరి, అంజలి, లక్ష్మీ, రజిత, సరిత, కళావతి తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది

**42శాతం రిజర్వేషన్ అమలు మోసం చేయడమే**

**ఇప్పటికి ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు**

**రైతాంగాన్ని మోసం చేయడం సరికాదు మాజీ మంత్రి ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని బి ఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూఈ కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పి, అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి బీసీ రిజర్వేషన్ 42శాతం అని, ఆర్డినేన్స్ ఇచ్చి మోసం చేసే విధంగా చేస్తున్నారు.. మహిళలకు ఉచిత బస్ పెట్టి కొట్టుకునే విధంగా...బడే బాయ్, చోటే బాయ్... సవాల్ లు విసురుతూ...రైతు భరోసా రుణమాఫీ దేశంలో ఎక్కడ లేనివిధంగా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని..కేసీఆర్ గారు 11 సార్లు రైతు బంధు ఎటువంటి ఆటంకం లేకుండా ఇచ్చారని...ప్రజలను మోసం చేసుకుంటూ, కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు...బీసీలను ఘరానా మోసం చేస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు..42!!రిజర్వేషన్ ఇస్తామని, అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది అందరికి తెలిసినదే.. కేంద్రంతో మాట్లాడి తొందరగా అమలు చేయాలి... కేంద్రం ఆమోదంతో 9వ షెడ్యూల్ ఏర్పాటు చేసి రాజ్యాంగ సవరణ వల్ల రిజర్వేషన్ అమలు అవుతది.. ఆర్డినేన్స్ ఇచ్చి రిజర్వేషన్ అమలు చేయవచ్చా..తమిళనాడు లో 2 సార్లు ఆర్డినేన్స్ ఇచ్చిన అమలు కాలేదు.. ఆర్డినేన్స్ నిలబడుతుందా...తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు...యూరియా కొరత...కేసీఆర్ గారి హయాంలో కేంద్రం తో,యూరియా ఉత్పత్తి కేంద్రాలత మాట్లాడి బఫర్ స్టాక్ తెప్పించి అందుబాటులో ఉండేది..ఇప్పుడు రైతులు చెప్పులు లైన్ లో పెట్టె పరిస్థితి..4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం చేపట్టమని..కరోనా సమయంలో కూడా ఎరువులు అందించమని...ఎరువుల ధరలు పెంచి రైతులను గోస పెట్టారని..బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూపారిశుధ్యం కుంట్టుబడిందని..కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామానికి ట్రాక్టర్ లు అందించారని 339కోట్లు విడుదల చేసి హరితహారం..పారిశుధ్య కార్మికులకు జీతాలు అందక ధర్మారం మండలం లో ఒక కార్మికుడు మృతి చెందడని...ట్రాక్టర్ డిజీల్ పోసే పరిస్థితి లేదు.. గ్రామపంచాయతీ బిల్లులు రావడం లేదు.. రాష్ట్రానికి వస్తున్న ఆదాయం మరియు బిల్లుల చెల్లింపులు గురుంచి ద్వారా అడుగుతాం...సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం అసెంబ్లీ ముట్టడి, సెక్రటరియేట్ ముట్టడి చేపట్టి కేసులు ఎదురుకుంటున్నారని. రైతు భరోసా 15వేలు ఏది..గతంలో ఒకటి మొత్తానికి ఎగొట్టారు.. ఒకటి 4ఎకరాల వరకే ఇచ్చారు.. ఇప్పుడు ఒక వేయి రూపాయలు ఎన్నికలు ఉన్నాయని ఎక్కువ పెంచారు..500బోనస్ ఏమైంది..మంగళం పడినట్లేనా స్థానిక ఎమ్మెల్యే లు, నాయకులు, మంత్రులు బడాయి కొట్టుడు కాదు..దళిత బంధు 12 లక్షలు ఇస్తామన్నారు.. మోసం చేశారుయువ వికాసం పక్క బోగస్..2లక్షల ఉద్యోగాలు హామీ ఏమైంది..మేము ఇచ్చినవి మీరు ఇచ్చారని చెప్తా ఉన్నారు..పెన్షన్ పెంపు ఏది, మహాలక్ష్మి 2500 ఏవి..తెలంగాణ ప్రజల పక్షాన బి ఆర్ యస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు.. త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ దా వసంత సురేష్ బి ఆర్ ఎస్ నాయకులు లోక బాపూ రెడ్డి రమణారావు హరిచరన్, సుమన్ రావు, మల్లేశం, పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో పంచాయితిరాజ్ ఏఈ జగదీష్

**పెద్దపల్లి- ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం రహదారిపైనే కాంట్రాక్టర్ రూపాయలు 90,000 సీసీ రోడ్డు పనులకు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఓదెల మండలం బాయమ్మ పల్లెకు చెందిన కాంట్రాక్టర్ కావేటి రాజు మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో గ్రామంలో ఇటీవల 15 లక్షల రూపాయలతో ఆ గ్రామంలో సిసి రోడ్లు పనులు చేయడం జరిగింది. ఆ పనుల బిల్లుల కోసం ఏఈ జగదీష్ రూపాయలు 90,000 డిమాండ్ చేయడం జరిగింది. దీంతో కాంట్రాక్టర్ కావేటి రాజు ఏసీబీ ని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన ఉన్న ప్రధాన రహదారిపై కాంట్రాక్టర్ కావేటి రాజు రూపాయలు 90,000 ఏఈ జగదీష్ కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు

### మానవత్వం మంటగలుస్తున్న వేళ

# భూ తగాదాలో తమ్ముని తల పగలగొట్టిన అన్న

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మానవత్వం మంటగలుస్తున్న వేళ ఇందుకు ఉదాహరణ క్షణిక ఆవేశంలో బంధుత్వాలు మరిచి గొడవపడి ప్రాణాల మీదికి తెచ్చుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది... గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన గూడ రవి 35, గూడ గంగాధర్ 40 అనే వ్యక్తులు అన్న తమ్ముల కొడుకులు ఈనెల తొమ్మిదిన వారి వ్యవసాయ పొలాల్లో గేట్ల వద్ద సరిహద్దు విషయంలో తలెత్తిన వివాదం ప్రాణాల మీదికి తీసుకువచ్చింది. వీరిద్దరి వ్యవసాయ పొలాలు పక్కపక్కనే ఉండగా సరిహద్దు విషయంలో తలెత్తిన వివాదం గూడా రవి ప్రాణాల మీదికి తెచ్చింది. అక్కడే పనులు చేసుకుంటున్న ఇరువురు సరిహద్దు విషయంలో ఘర్షణ పడి వరుసకు తమ్ముడైన గూడ రవిని అన్నవరసైన గూడ గంగాధర్ పారతో బలంగా తలపై, ముఖంపై కొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో చికిత్స నిమిత్తం మెట్పల్లి ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ హాస్పిటల్ కి తరలించారు. కాగా నిజామాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ప్రాణాపాయం తప్పిందని వైద్యులు సూచించినట్లు తెలిసింది. రవి భార్య రజిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్టు సమాచారం.

# జమ్మికుంటలో జ్యూవెలరీ షాపు.. కిరాణషాపుల్లో దొంగతనం..

### - 8లక్షల సొత్తు ఎత్తుకెళ్లిన దొంగలు

### -సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసిపి మాదవి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:




కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గత కొంత కాలంగా వరుస దొంగతనాలతో పట్టణ ప్రజలు బెంబెలెత్తిపోతున్నారు. ఎప్పుడు ఎదో ఒక చోట వృద్దుల మెడలో చైన్ స్నాచింగ్ కేసులు, మంగళవారం అంగడిలో సెల్‌ఫోన్‌ల చోరితో వణికిపోయిన జనానికి శనివారం రాత్రి పట్టణంలో రెండు దుకాణాలలో దొంగలు పడిన సంఘటన పట్టణ ప్రజలను భయాబ్రాంతులకు గురిచేసింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంట పట్టణంలో దనాల కొండయ్య ఆవరణలో బ్రాండ్ కళ్యాణ్ జ్యూవెలర్స్‌లో దొంగలు షెటర్ పైకి లేపి జ్యూవెలరీ షాపులోని నాలుగు తులాల బంగారం, చిన్న చిన్న వస్తువులు, నాలుగు కిలోల వెండి సామాగ్రిని ఎత్తుకెళ్లినట్లు షాపు యజమాని బోగి వంశీకృష్ణ జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సిఐ రామకృష్ణగౌడ్ తెలిపారు. ఇది ఇలా ఉండగా కొండూరి కాంప్లెక్స్‌లోని సంతోషిమాత ఆలయం పక్కన ఉన్న మహాలక్ష్మి కిరాణా షాపులో షెటర్ పగులగొట్టి కౌంటర్‌లో ఉన్న 20వేల పైచిలుకు నగదు, షాపులోని కొన్ని



వస్తువులు ఎత్తుకెళ్లినట్లు షాపు యజమాని కొలకాని గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. రెండు దొంగతనాలు ఒకే గ్రూప్‌కు చెందిన దొంగలే చేసి ఉంటారని పోలీసులు అనుమతిస్తున్నారు. సంఘటన స్థలానికి హుజురాబాద్ ఎసిపి వి మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది రాగా, కరీంనగర్ నుండి క్లూస్ టీం సిబ్బంది వచ్చి అన్ని ఆధారాలు సేకరించినట్లు సిఐ రామకృష్ణ తెలిపారు. సంఘటన స్థలంలో దనాల కొండయ్య కాంప్లెక్స్ ఇరువైపుల చాలా కాలంగా సుమారు 4-6 సీసి కెమరాలు పనిచేసేవి. అలాంటిది శనివారం రాత్రి కాంప్లెక్స్ ఆవరణలో తూర్పుదారం, పడమర ద్వారాల వైపు ఒక్క సీసీ కెమెరా కూడా లేకపోవడం పలు అనుమానాలకు తావు ఇస్తుంది. జమ్మికుంట సర్కిల్ స్టేషన్‌లో చాలా కాలంగా పోలీస్ సిబ్బంది కొరతతో స్టేషన్ సతమతం అవుతుంది. పెద్ద వ్యాపారం కావడంతో ఇక్కడ సిబ్బంది కోరత ఉండడం, ఉన్న సిబ్బంది ఏ మేరకు పెట్రోలింగ్ చేస్తున్నారో.. ? పట్టణ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జమ్మికుంట పట్టణ సర్కిల్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఎక్కువగా ఉంటేనే దోపిడి, దొంగతనాలు అరికట్టే అవకాశం ఉంటుందని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రెండు షాపుల యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# సెస్ అధికారుల నిరక్ష్యం

### -24 మంది కూలీలకు తృటిలో తప్పిన ప్రమాదం

ప్రభాత వార్త కొనరావుపేట:

కోనరావుపేట మండలం కనగర్తిలో సెస్ అధికారుల నిరక్ష్యం కారణంగా 24మంది వ్యవసాయ కూలీలకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. కోనరావుపేట మండలం కనగర్తిలో 24 మంది వ్యవసాయ కూలీలు వరినాట్లకు వెళ్లి ఇంటికి వస్తున్నారు. ఆటోలో ఎక్కి వస్తుండగా ట్రాక్టర్కు ఉప్పెపు కిందికి ఉన్న విద్యుత్ మేయిన్లైన్లు తగలడంతో ఆటోలో ఉన్న 24మందికి విద్యుత్ షాక్ తగిలింది. వీరిలో నలుగురికి కొంచెం ఎక్కువగా షాక్ తగిలింది. ఆటో డ్రైవర్ ఆటోను వేగంగా ముందుకు తీసుకెళ్లడంతోప్రాణాపాయం తప్పింది. ఇదిలా ఉండగా కనగర్తి, మల్కపేట రహదారిలోవిద్యుత్ తీగలు కిందికి ఉన్నాయని గత రెండేళ్లుగా ఏఈకి చెబుతూనే ఉన్నారు.అధికారులు విద్యుత్ తీగలను సరిచేయడంలో రెండేళ్లనుంచి నిరక్ష్యంచేస్తున్నారు. సెస్ అధికారుల నిరక్ష్యం కూలీల ప్రాణాలకు ముప్పు పొంచిఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిరక్ష్యం వీడి విద్యుత్‌తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

# చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గంగాధర,ప్రభాత వార్త:

గంగాధర మండలం పిట్టలపల్లి .. వెంకంపల్లి గ్రామానికి చెందిన పిట్టల రవి (50) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలకు వెళ్తే...పిట్టల రవి పని నిమిత్తం 30 సంవత్సరాలు సౌదీ దేశంలో పని చేసి...8 నెలల క్రితం ఇంటి దగ్గర వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండగాఅతడి కొడుకు పిట్టల శ్రీకాంత్, కోడలు మానస పిట్టల రవి సౌదీ నుంచి వచ్చిన మరుసటి రోజు నుంచి వ్యవసాయ భూమిని వారి కి రిజిస్ట్రేషన్ చేయాలని శారీరకంగా, మానసికంగా హింసించారు. జూలై 11 న భూమి వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసి, ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు తేవాలని, దుర్భాషాలడుతూ, చెయ్యి చేసుకోగా విసిగి పోయాడు. జూలై 12శనివారం ఉదయం 6 గంటలకు భార్యకు పొలం దగ్గరికి వెళ్లివస్తా అని చెప్పాడు... ఎంతసేపటి భర్త ఇంటికి రాకపోయే సరికి అల్లుడు కాటుకం సతీష్ (33) మధురానగర్ కు ఫోన్ చేసి చెప్పగా అతడు వెళ్ళి చూసే సరికి పొలం దగ్గర ఉన్న చింత చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకున్నాడు అని భార్య జమున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్.ఐ.వంశీ కృష్ణ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# హత్య కేసులో నిందితుల అరెస్ట్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం దోనూరు గ్రామంలో గత రెండు రోజుల క్రితం జరిగిన భూతగాద విషయంలో హత్యకు గురైన గొల్లెన రవి కేసులో నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేస్తున్నట్లు సీఐ రామ్ నర్సింహారెడ్డి తెలిపారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ లో శనివారం నిందితులను ప్రవేశపెడుతూ హత్యకు సంబంధించిన వివరాలను పాత్రికేయులతో ఆయన వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దోనూరు గ్రామంలోని గొల్లెన రవి, గొల్లెన నాగరాజులు పక్క పక్కనే నివాసముంటున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి వీరి ఇండ్ల మధ్య ఉన్న స్థలం హద్దుల గురించి గొడవలు జరుగుతున్నాయి. ఇటీవలే రవి నూతన ఇంటి నిర్మాణం కోసం పనులు ప్రారంభించాడు. దాంతో నాగరాజు రవి నిర్మిస్తున్న ఇల్లు విషయంలో అభ్యంతరం వ్యక్తం చేయగా, రవి తన నిర్మాణా పనులను యధావిధిగా కొనసాగించడంతో రవిపై తను ద్వేషం పెంచుకున్నాడు. తన తల్లి అమ్మక్క,తండ్రి బక్కయ్య మాటలు విని రవిని హత్య చేయాలని భావించాడు. ఈ నెల 10 న రవి తన భార్య, కుమారుడి తో తమ ఇంటి ముందు ఉండగా నాగరాజు తన ఇంట్లో నుండి కత్తి తీసుకొని వెళ్లి రవి పై దాడి చేశాడు. అడ్డువచ్చిన తన కుమారుడు విష్ణు పై దాడి చేయగా ఆయనకు గాయాలయ్యాయి. వెంటనే రవిని చికిత్స కోసం జగిత్యాల లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితులైన నాగరాజు, అమ్మక్క,బక్కయ్య లను అదుపులోకి తీసుకోవడంతోపాటు నాగరాజు ఉపయోగించిన కత్తిని స్వాధీన పరుచుకొని వారిని రిమాండ్ కు తరలించారు. ఇట్టి సమావేశంలో ఎస్సైలు ఉదయ్ కుమార్, రవికుమార్ సిబ్బంది ఉన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములోని గాలిపెల్లి గ్రామ శివారులోని వరద కాలువ పక్కన ఉన్న మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేశారు.అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను మరియు జెసిబిని సమాచారం మేరకు పట్టుకొని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ పేర్కొన్నారు.ఇల్లంతకుంట పోలీసులు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు భూమిలో తవ్వకాలు మరియు మట్టి తరలింపు జరుపుటకు సంబంధిత శాఖల వద్ద అనుమతి తీసుకోవాలని, లేని పక్షములో వాహనాలు సీజ్ చేసి చట్ట పరంగా చర్య తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో టాస్క్ ఫోర్స్ పోలీసులు తిరుపతి,రాజేష్,మహిపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మానుకోట నియోజకవర్గంలో ఆసుపత్రులను అభివృద్ధి చేయాలి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

మహబూబాబాద్ నియోజకవర్గంలో ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కోరారు. శనివారం రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి పేదలు ఆసుపత్రులకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద ప్రజల సౌకర్యార్థం నెల్లికుదురు మండలకేంద్రంలో ప్రైమరీ హెల్త్‌సెంటర్‌ను 30పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని, గూడూరు మండలకేంద్రంలో 30పడకల ఆసుపత్రిని 50పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

# భారతీ సాహిత్య సమితి సేవలు అద్భుతం

**శతావధాని ఆముదాల మురళి పద్య పరిష్కృతి**
**పుస్తక ఆవిష్కరణ అలరించిన కవి సమ్మేళనం**

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** అవధాన యువ కేసరి స్వర్గీయ డాక్టర్ అందె వెంకటరాజం గారు స్థాపించిన భారతీ సాహిత్య సమితి సేవలు అద్భుతమని శతావధాని ఆముదాల మురళి పేర్కొన్నారు. కోరుట్ల సినారే కళా భవనంలో శనివారం సాయంత్రం అభినవ పోతన వానమామలై వరదాచార్యుల వారి స్మారక పురస్కారం, అవధాన యువకేసరి అందె వేంకటరాజం గారి స్మారక పురస్కారం, సమితి అధ్యక్షులు కంజర్ల రామాచార్య రచించిన ఖిపద్య పరిష్కృతిఖి పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆముదాల మురళి మాట్లాడుతూ ఎక్కడి తిరుపతి, ఎక్కడి కోరుట్ల, ఎక్కడి వరదాచార్యుల వారు, ఎక్కడి వెంకటరాజం, ఈ సాహిత్య బంధం ఎంతో గొప్పదని పద్య రూపంలో వర్ణించారు. వరదాచార్యుల వారి స్మారక పురస్కాన్ని శతావధాని ఆముదాల మురళికి , అందె వేంకటరాజం స్మారక పురస్కారాన్ని అష్టావధాని బండికాడ అంజయ్య గౌడ్కు సమితి అధ్యక్షులు కంజర్ల రామాచార్య, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి అందె రాజేంద్ర ప్రదానం చేశారు. అనంతరం రామాచార్య రచించిన ఖిపద్య పరిష్కృతిఖి పుస్తకంపై మరుమాముల దత్తాత్రేయశర్మ సమీక్ష చేశారు. ధర్మపురి సంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ కొరిడే



విశ్వనాథశర్మ ఖిపద్య పరిష్కృతిఖిపై అమూల్య అభిప్రాయం వివరించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనం అలరించింది. ఈ కార్యక్రమంలో సమితి సాంస్కృతిక కార్యదర్శి రాజోజు భూమేశ్వర్, నిర్వాహకులు అందె శివప్రసాద్, నేరెళ్ల రామకృష్ణశాస్త్రి, చెన్న విశ్వనాథం, తత్వాది రాజేంద్రప్రసాద్, రుద్ర మాణిక్యం, తత్వాది మాధవి, వనపర్తి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు పై సంబరాలు

**ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం**
**సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం...**
**రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**





**కోరుట్ల, ప్రభాతవార్త :** 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు క్యాబినెట్ ఆమోదం పొందడం శుభసూచకమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కృషివల్లే ఇది సాధ్యపడిందని, సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 9 రోజుల వ్యవధిలోనే తొమ్మిది కోట్ల రైతుబంధు వేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ. 21 వేల కోట్ల రైతు రుణమాఫీ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప గడచిన పది సంవత్సరాల్లో ఇంత పెద్ద మొత్తంలో ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ కోరుట్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రోసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిపిఆర్ పై ఆర్ఎంపి, పీఎంపీలకు శిక్షణ

కోరుట్ల, ప్రభాతవార్త : సీపీఆర్‌పై అందరికి అవగాహన కల్పించినపుడే ప్రజలను గుండెపోటు నుంచి రక్షణ కల్పించగలుగుతామని ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనూప్ రావు అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని రెనె హాస్పిటల్ వారు ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ఎంపి, పీఎంపీలకు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ ఇటీవల గుండెపోటుతో పలువురు మరణించడం బాధాకరమని, దీనిద్వారా ఎవరు మృతి చెందవద్దనే ఉద్దేశంతో ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నపుడే కార్డియాక్ ( గుండెపోటు) మరణాలు చాలా వరకు అదుపులోకి వస్తాయన్నారు. సీపీఆర్ విధానం ద్వారా గుండెకు రక్త ప్రసరణ అందడం ద్వారా, నోటి ద్వారా ఆక్సిజన్ అందించడం వల్ల ప్రాణాలను రక్షి ంచవచ్చున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రథమ చికిత్స నిర్వహించే వారికీ సీపీఆర్ శిక్షణ ఇవ్వడం వలన



ప్రజల ప్రాణాలు కాపాడే అవకాశం ఉందన్నారు. ప్రథమ చికిత్స నిర్వహించే ఆర్ఎంపి, పిఎంపీలు తమ పరిధికి మించి చికిత్సలు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ఐఎంఏ కార్యధర్శి డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సమీర్, ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులు సందా శ్రీపతి, సిద్ధిఖ్ ఆలీ, గౌరవాధ్యక్షులు అబ్దుల్లా, కొక్కుల శ్రీనివాస్, సాంబారి అశోక్, రామ్మోహన్, గంగాధర్, అశోక్, నజీబ్ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య కార్యకర్తకు అండగా నిలిచిన స్వయం సేవకులు,బిజెపి శ్రేణులు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 12** సామాన్య కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచి తమ ఐక్యతను చాటుకున్నారు రాష్ట్రీయ స్వయం సేవకులు,బిజెపి శ్రేణులు.మండలంలోని చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన విహెచ్‌పి ప్రఖండ అధ్యక్షు శిగ స్వామి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.దంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.అత్యంత పేదరికంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులకు జీవితం గడవడం కూడా కష్టతరంగా ఉండడాన్ని గమనించిన రాష్ట్రీయ స్వయం సేవకులు బిజెపి శ్రేణులు ప్రస్తుతహాయంగా వారి కుటుంబానికి 75వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు, నల్లగొండ నాగరాజు,బిల్లకంటి శ్రీకాంత్,కుకుట్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

# పట్టణానికి స్కూల్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే సంజయ్ కు కృతజ్ఞతలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*



కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల పట్టణ విస్తరణ లో భాగంగా 3వ వార్డు మాదాపూర్ కాలనీ ఏర్పడిందని, కాలనీ లో స్కూల్ లేక కాలనీ విద్యార్థి విద్యార్థినిలు ప్రక్కన ఉన్న మాదాపూర్ గ్రామం వెళ్ళే విద్యార్థుల కష్టాన్ని చూచి చదువు విలువ యొక్క గొప్పతనాన్ని తెల్సిన ఎమ్మెల్యే గారు 3వ, వార్డు మాదాపూర్ కాలనీ లో స్కూల్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గారు విద్యాశాఖ సెక్రటరీ నవీన్ నికోలస్ ఐఏఎస్ కలిసి కోరుట్ల పట్టణంలో మాదాపూర్ కాలనీలో మల్లాపూర్ మండలంలో ఓబులాపూర్ తండా గ్రామంలో, మెట్ పల్లి మండలం లోని మారుతీనగర్ లో ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే గారి పని తనానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే అహర్నిశలు కోరుట్ల నియోజకవర్గం కొరకు పాటుపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల పట్టణ నాయకులు భూ పెల్లి నగేష్, మాజీ కౌన్సిలర్ రహీం పాషా బింగి సంతోష్, కటుకం రవి, దువ్వ సత్యనారాయణ, ఇర్నాల రాజరెడ్డి, అస్లాం తదితరులు పాల్గొన్నారు

# నవోదయ కు సెలెక్ట్ అయిన ధర్మారం విద్యార్థులు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*

కోరుట్ల మండలంలోని ఎంపీయుపిఎస్ ధర్మారం పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు నవోదయ కు సెలెక్ట్ అయ్యారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు చొప్పదండి నవోదయకు రాజోజి యశస్వి, మాదాడి మహిత, కోరుట్ల నవోదయకి సెలెక్ట్ అయిన విద్యార్థులలో జక్కుల నిత్యశ్రీ, యశ్వంత్ సాయి, అభిజ్ఞ సీట్లు సాధించారు. ఐదుగురు విద్యార్థులు నవోదయ కు సెలెక్ట్ కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

# జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 12*



కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామం రామాలయం గుడిలో మన కేతేపల్లి ఎస్సై ఉప్పల సతీష్ ఆధ్వర్యంలో జాగృతి కళాజాత జాతర బృందం వారి చేత రోడ్డు ప్రమాదాలు, గంజాయి, ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్ ,జాగృతి కళా జాతర ఇన్చార్జి హుస్సేన్, ఎస్.కె పురుషోత్తం,ఎల్ చంద్రశేఖర్, రాజు, కేతేపల్లి ఏఎస్ఐ దేవ సహాయం, పోలీస్ సిబ్బంది తదితరులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పి.ఆర్.టి.యు టిఎస్ ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

స్థానిక ఓల్డ్ హైస్కూల్లో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జమున ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారం ఇది మహిళల సౌభాగ్యానికి ఆరోగ్యానికి సూచికగా భావిస్తారు ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వలన అందం పెరగడమే కాకుండా వేడిని తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని వారన్నారు. జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి గాయత్రి మాట్లాడుతూ పురాణాల ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం వల్ల స్త్రీ సౌభాగ్యవంతురాలు అవుతుందని మరియు భర్తతో సంతోషంగా ఉంటుందని నమ్ముతారు గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయం ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం అని అన్నారు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అనిత వసంత రాణి రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షరాలు శశికళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వసంత చందన అనిత రాష్ట్ర కార్యదర్శిలు అనూజ జిల్లా నాయకులు ప్రశాంతి శ్రీదేవి పద్మ సరోజ అర్చన సునీత శ్రీలత మోహిని మునీంద్ర సువర్ణ ప్రశాంత్ రేఖ తదితరులు పాల్గొన్నారు

## నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సూర్య పబ్లిక్ స్కూల్ సంచలనం

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రవేట్ పాఠశాలలో నిన్న వెలువడిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించి ప్రభంజనం సృష్టించారు. మారు మూల ఉన్న ప్రాంతంలో ఉన్న గ్రామీణ ప్రాంత పిల్లలకు అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమంగా బోధన చేస్తూ ప్రతిభవంతులైన విద్యార్థులను తయారు చేయడంలో సూర్య పబ్లిక్ స్కూల్ ఎప్పుడు ముందంజలోనే ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ తెలిపారు. నవోదయ ఫలితాలలో ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరుస్తూన్నారని మార్చి 2025 ఫలితాలలో ముగ్గురు విద్యార్థులు ఎంపిక కాగా, నిన్న ప్రకటించిన ఫలితాలలో మరో విద్యార్థి స్వర్గం అమిత్ సూర్య సీటు సాధించాడని ఈ సంవత్సరం నాలుగు నవోదయ సీట్లు వచ్చాయని స్కూల్ ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఈ ఘనవిజయాన్ని వ్యక్తి గతంగా టీచర్స్ బృందంతో కలిసి హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి వల్లనే ఇంత గొప్ప విజయం సాధ్యమైందని ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకుండా ఇంత గొప్ప ఘనత సాధించడం సాధ్యమయ్యే పని కాదని విద్యార్థుల తల్లిదం డ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం వెనుక ఉన్న టీచర్ల శ్రమ, విద్యార్థుల పట్టు దలతో పాటు తల్లి దండ్రుల మద్దతు ఉంటేనే ఈ ఫలితాలు సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్, కరస్పాండెంట్ జీవిత, అకాడమిక్ ఇంచార్జ్ పుష్ప లత, మరియు నవోదయ కోచ్ ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని 36వ వార్డు చెందిన రేవెల్ల రవీందర్ గౌడ్ ఇటీవల ఇజ్రాయిల్ దేశంలో గుండెపోటుతో మృతి చందగా శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు వారి వెంట నాయకులు వొళ్లెం మల్లేశం, దయాల మల్లారెడ్డి, గంగిపెల్లి వేణుమాధవ్, నాగుల భాస్కర్ గౌడ్, గంగిపెల్లి శేఖర్, నాగుల శ్రీనివాస్ గౌడ్, గోడిసేల సిద్ధార్థ గౌడ్, సందరికారి ఆనందం, పెండెం గంగాధర్, రాపర్తి గణేష్, గట్ల శ్రీనివాస్, గంగిపెల్లి పవన్ కుమార్, కాసారపు శ్రీనివాస్ గౌడ్, గోడిసేల రవి గౌడ్, గాజుల సత్యనారాయణ, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాల్మీకి ఆవాసంలో పుట్టినరోజు వేడుకలు

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని శ్రీ వాల్మీకి ఆవాసం సేవా భారతిలో, మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్ మనుమరాలు సమీరా 8వ పుట్టినరోజు సందర్భంగా, శనివారం ఆవాసంలో నివసించే విద్యార్థులకు ఒక రోజు వసతి ,భోజన సదుపాయం అందించడమైనది. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డిస్తూ, కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే, మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్, సీనియర్ నాయకులు మానాల కిషన్, గుడాల రాజేశం గౌడ్, నక్కల రవీందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు జుంబర్తి రాజకుమార్, హరీష్, ప్రవీణ్ రావు, అశోక్ రావు, రాజేశ్వర్, క్రాంతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుట్టినరోజును ఈ విధంగా సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. చిన్నారి సమీరాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ మండల నూతన కమిటి ఎన్నిక

***నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త***

మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటిని శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఎన్నికైంది. నూతన అధ్యక్షుడిగా లక్నెపల్లి గ్రామానికి చెందిన కత్తి కిరణ్‌కుమార్‌గౌడ్ ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా గజ్జి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పెండ్యాల మధు, బానోతు రాములు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొజ్జ ఐలయ్య, దౌడు భాస్కర్, కోశాధికారిగా దూపటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పసునూటి వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా అజ్మీర రాజు, ఎర్నం మోహన్, భూక్య శివ, బానోతు ఈర్యలు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఆరెల్లి నరేష్, బుడిగొండ బిక్షపతి, జరుపుల భద్రు, బానోతు రమేష్, పోలపెల్లి బిక్షపతి, దారావత్ రాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# జగిత్యాల వార్త

## ప్రభుత్వంకు కృతజ్ఞతలు

### -టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ జారీకి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం పట్ల టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టీ బీసీ జేఏసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,సీనియర్ సిటీజేన్స్ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డిల ఫ్లెక్సీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా ఆర్టికల్ 246 ఢీ 6 టీ 6 ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు ఉందన్నారు. రిజర్వేషన్ల పెంపునకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు చిలుక రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,వెల్ముల ప్రకాష్ రావు,మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ జగిత్యాల అధ్యక్షులుగా అడువాల లక్ష్మణ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల చాప్టర్ సభ్యులుజగిత్యాల జిల్లా కేంద్రంలోని సంగీత్ బ్యాంకెట్ హాల్‌లో సమావేశమై 2025-2027 కాలానికి చాప్టర్ ఎన్నికలు నిర్వహించారు .ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో జగిత్యాల ప్రెసిడెంట్ గా అడువాల లక్ష్మణ్ ,చైర్మన్ గా బోగ వెంకటేశ్వర్లుస్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా చల్లా గోవర్ధన్ రెడ్డివైస్ ప్రెసిడెంట్లు గారంగు గోపాల్, దాసరి మహేందర్, దీకొండ లక్ష్మీ మ్రపతి, మానాల పుల్లయ్య, కార్యదర్శి గా బుస ఉమాపతి, కోశాధికారి గా పాంపట్టి రవీందర్ సహాయ కార్యదర్శులు గాఅనంతుల శ్రీనాథ్, కాల్వ మధుకర్ రెడ్డికార్యవర్గ సభ్యులుగాగుంటుక గోపి, మ్యానపురి రవి, కస్తూరి గంగాధర్, మెరుగు సత్యనారాయణ లు ఎన్నికయ్యారు తాజా మాజీ క్రీడాయి జగిత్యాల ప్రెసిడెంట్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోటగిరి అరవింద్, పల్లెర్ల రాజు తదితర సభ్యులు కొత్తగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు.

## వ్యాయామంతో మానసిక ఉల్లాసం

### -పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

***మహబూబాబాద్ టౌన్,జూలై12,ప్రభాతవార్త:***

ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని మహబూబాబాద్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పోలీస్ సిబ్బంది, స్పెషల్‌పార్టీ పోలీసులతో కలసి పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి స్థానిక ఎన్.టిఆర్ స్టేడియం వరకు అక్కడి నుండి తిరిగి పోలీస్ స్టేషన్ వరకు 5కిలోమీటర్ల మేర రన్నింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉద్యోగ బాధ్యతలో క్షణం తీరిక లేకుండా ఉండే పోలీస్ అధికారికి వ్యాయామం ఎంతో అవసరం అన్నారు. వ్యాయామంతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తద్వారా ఉద్యోగాల్లో చక్కటి ఫలితాలు సాదించవచ్చున్నారు. ప్రతి ఒక్కరు వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు

**- రేవంత్ రెడ్డి చరిత్రత్మక నిర్ణయం**

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు ముందుకు వెళ్ళడం విప్లవాత్మక నిర్ణయమన్నారు. ఈమేరకు గురువారం నాడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు 2018 చట్టాన్ని సవరించి అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బెజ్జారపు శ్రీనివాస్ తో పాటు పొట్ట ప్రేమ్, అబ్దుల్ ఆఫీజ్, కంబ శంకర్, ఇల్లందుల రాజు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయం

**-కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం**

**-కూన గోవర్ధన్**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు హర్షనీయమని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర మీదకు తీసుకోవచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికె ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో



మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కల్లెడ గంగాధర్,తోగిటి నాగరాజు,ఇప్పపల్లి గణేష్,మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికవేత్త అలగుర్తి లక్ష్మీనారాయణ స్వామికి డాక్టరేట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాకు చెందిన ఆధ్యాత్మికవేత్తగా సామాజికవేత్తగా పేరునందిన అలగుర్తి లక్ష్మీ ్మనారాయణ స్వామి డాక్టరేట్ ను బెంగళూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ రెడ్ పట్టాను అందుకున్నారు. ఈ సందసందర్భంగా చిన్న కూలి నాలి చేసుకునే కుటుంబంలో పుట్టిన శ్రీ లక్ష్మీ ్మనారాయణ స్వామి ఎన్నో



వడదడుగులకు వోర్చుకొని ధర్మం కోసం, ఆధ్యాత్మిక రంగంలో ముందుకు వెళ్తూ ఎందరికో ధ్యాన దీక్ష ఇస్తూ ద్వికోటి ద్వాదశ జ్యోతిర్లింగాలయం జగిత్యాల జిల్లాలో ని బుగ్గారం ప్రాంతంలో నిర్మించి నా గొప్ప ఆధ్యాత్మికవేత్తగా సామాజికవేత్తగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామికి బెంగళూరు లోని ఫంక్షన్ హాల్లోభారత్ విచ్వాల్ యూనివర్సిటీ వారిచే డివోషనల్ డాక్టరేట్ పట్టానందుకున్న లక్ష్మీ ్మనారాయణ స్వామి. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణకు డాక్టరేట్ రావడం జగిత్యాలకు గర్వకారణం అని జిల్లాలోని దళిత సంఘాల నాయకులు పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కాటారం, జూలై 12, ప్రభాతవార్త*

కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఉపకేంద్రం చింతకాని గ్రామంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి శుక్రవారం, మంగళవారం తప్పకుండా డ్రైడేలు నిర్వహించుకోవాలని అవగాహన కల్పించి గ్రామంలో డ్రైడే నిర్వహించారు. వైరల్ ఫీవర్ గురించి తెలియజేశారు. ఈ వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి సోకుతుందని తెలియజేశారు. కొన్నిసార్లు శ్వాస నాలాల ద్వారా నుండి కూడా వస్తుందని, కలుషిత ఆహారం తీసుకున్నప్పుడు కూడా వస్తుందన్నారు. కావున పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని అన్నారు. ఇంటి పరిసరాల పరిశుభ్రత తప్పకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరం అని అన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేనట్లయితే వైరల్ ఫీవర్, చికెన్ గునియా డెంగ్యూ, మలేరియా, కలరా లాంటి వ్యాధులు వస్తాయన్నారు. పరిసరాలుగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ గీత, ఆరోగ్య విస్తరణ అధికారి ఏ స్వామి, హెల్త్ సూపర్వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్స్ సమ్మయ్య, సిహెచ్ సరోజన, ఆశా కార్యకర్తలు లక్ష్మి ్మ, నాగమణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## రామన్నపేటలో అక్రమ కట్టడానికి కలెక్టర్ కొరడ

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండలం రామన్నపేట గ్రామానికి చెందిన పండగ ఆంజనేయులు అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపైకి స్లాబ్ వచ్చిందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా వెంటనే జిల్లా కలెక్టర్ మండల పరిషత్ గ్రామ పంచాయతీ అధికారులకు ఆదేశించారు ఆదేశాల మేరకు ఇంటి యజమాని ఆంజనే యులు స్వచ్ఛందంగా అక్రమంగా నిర్మించిన స్లాబును కూలగొట్టారు గ్రామాలలో నిబందనకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టదని ఎంపీడీవో శంకర్ రెడ్డి తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

*కాటారం, జూలై 12, ప్రభాతవార్త*



మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అటవీశాఖ కాటారం, యామన్ పల్లి డిప్యూటీ రేంజ్ అధికారులు హెచ్.సురేందర్, జే.శ్రీనివాస్ లు అన్నారు. శనివారం వన మహోత్సవంలో భాగంగా అటవీ అధికారులచే కాటారం గ్రామపంచాయతీ, చిదినేపల్లి గ్రామపంచాయతీ, ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జవారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని, తల్లిని ఎంత ప్రేమగా చూస్తామో ఆ మొక్కను కూడా ఆ విధంగానే చూసి ఐదు వృక్షాలుగా ఏర్పడడానికి కృషి చేయాలని అన్నారు. చెట్లు ప్రగతికి మెట్లు అని, ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వృక్షాలుగా ఏర్పడితే పర్యావవరణాన్ని కాపాడి వర్షాలు సమృద్ధిగా పడతాయని అన్నారు. అడవులను సంరక్షించి వాటిని కాపాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, అడవులలో మొక్కలు నాటితే అవి వృక్షాలుగా ఏర్పడి పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా అవి మనిషి మనుగడను కాపాడుతుందని అన్నారు. కార్యక్రమంలో దామెరకుంట, చింతకాని సెక్షన్ అధికారులు పోడేటి చంద్రశేఖర్, ఏ.అర్చన, కాటారం, చింతకాని, యామనపల్లి, గూడూరు, ప్రతాపగిరి బీట్ అధికారులు ఎం.రాజేందర్, ఏ.అశోక్, కే.సంజీవ్, జయలక్ష్మి, ఎండి. మొయినోద్దీన్, కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా బత్తిని రాజేందర్

నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త

నర్సంపే కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా బత్తిని రాజేందర్ రెండోసారి ఎన్నికయ్యారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సమక్షంలో రాజేందర్‌ను మండల పార్టీ అధ్యక్షునిగా నియమించారు. గతంలో కూడా పట్టణ అధ్యక్షుడిగా కొనసాగిన రాజేందర్ ఐదేళ్లు కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పట్టణంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తనపై నమ్మకంతో రెండోసారి పట్టణ అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తానని రాభోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

# యువతకు ఆదర్శంగా నిలవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

యువతకు ఆదర్శంగా నిలవాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు వర్ష హనుమాన్లు పిలుపునిచ్చారు.రాష్ట్ర స్థాయిలో 1456 నీట్ ర్యాంక్ సాధించిన గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన అరిగే అవినాష్ ను శనివారం ఘనంగా సన్మానించారు.ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు శత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన అవినాష్ ను ఘనంగా సన్మానిస్తూ పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅవినాష్ మంచిర్యాంకు సాధించడం సామాజిక సమూహానికి మానసిక బలాన్ని ఇస్తుందన్నారు. అతడి సాధన యువతకు ప్రేరణగా



నిలుస్తుందని పేర్కొన్నారు.నిరంతర కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే మంచి ర్యాంకు సాధించే స్థాయికి చేరానని, తదుపరి లక్ష్యం మెడికల్ సీటు పొంది, వైద్య రంగంలో సేవలందించడం తన లక్ష్యమని ర్యాంకు సాధించిన యువకుడు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సంఘం

# ఉత్సాహంగా సాగిన ఫ్రెండ్లీ పోలీస్ ప్రెస్ క్రికెట్ మ్యాచ్‌లు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లలో పోలీస్ ఏ టీమ్ సిరిసిల్ల ప్రెస్ టీమ్ మరియు పోలీస్ బి టీమ్ వేములవాడ ప్రెస్ టీమ్ ల మధ్య ఉత్సాహంగా కొనసాగిన క్రికెట్ పోటీలు శనివారం రోజున జిల్లాలోని స్థానిక కళాశాల మైదానంలో పోలీస్ మరియు ప్రెస్ మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లను జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు.మొదటగా పోలీస్ ఏ టీమ్ సిరిసిల్ల ప్రెస్ మధ్య జరిగిన మ్యాచ్ లో పోలీస్ ఏ టీమ్ గెలుపొందగా ,రెండవ మ్యాచ్ లో పోలీస్ బి టీమ్, వేములవాడ ప్రెస్ మధ్య జరుగగా వేములవాడ ప్రెస్ టీమ్ గెలుపొందగా ఫైనల్ మ్యాచ్ పోలీస్ ఏ టీమ్ వేములవాడ ప్రెస్ టీమ్




అడగా మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ ఏ టీమ్ నిర్ణిత 10 ఓవర్లలో 77 పరుగులు చేయగా వేములవాడ ప్రెస్ జట్టు నిర్ణిత 10 ఓవర్లలో 73 పరుగులు చేయగా పోలీస్ ఏ టీమ్ 4 పరుగుల తేడాతో గెలుపొందడం జరిగింది.అనంతరం జట్ల సభ్యులకు జిల్లా ఎస్పీ బహుమతులు అందించారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి సస్సంబంధాలు ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభించే ముందు సిరిసిల్ల రిపోర్టర్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మరణించగా 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు, పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## శ్రీగాధ లో అదనపు ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



,ప్రభాతవార్త:గంభీరావుపేట

మండలం శ్రీ గాధ గ్రామంలో అదనపు ట్రాన్స్పార్మర్ ను సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు శనివారం ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వంతెన సమీపాన రు. 5 లక్షల ఇరవై వేలతో ఇంప్రూమెంట్ ట్రాన్స్పార్మర్ ఏర్పాటుచేసి ప్రారంభించారు. ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెస్ ఏ ఈ ఆనంద్ కుమార్ లతోపాటు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 12 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహ్మద్ రహీం షరీఫ్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ఆర్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేటి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం సముచిత ప్రాధాన్యత కల్పించి సర్పంచు, ఎంపిటిసి, జెడ్పీటిసి పదవులను కట్టబెట్టాలన్నారు.

# వెనకబడినతుంగతుర్తి నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

తుంగతుర్తి. జూలై 12. ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని ఈనెల 14వ తారీఖున నియోజకవర్గంలో నిర్వహించేటటువంటి ముఖ్యమంత్రి సభలో విద్యా వైద్య రవాణా సదుపాయాలు కల్పించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .సాగునీటి రంగంలో కూడా వారాబంది విధానాన్ని రద్దుచేసి రైతులకు నిత్యం సాగునీరు అందించేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృత్తి విద్యా కళాశాల లేదని తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రికి పూర్తి నిధులు కేటాయించి దానికి అనుగుణంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మోత్కూర్ ను కూడా రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలన్నారు. నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసి నిధులు కేటాయించకుండా ఉన్నారని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు .తిరుమలగిరి పట్టణంలో మినీ బస్ డిపోను ఏర్పాటు చేయాలన్నారు .మోత్కూర్ లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు .రుద్రమ చెరువును రిజర్వాయర్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి అన్నారు .ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుచేసి యువత ఉపాధి కల్పించాలని కోరారు .ప్రసిద్ధపనిగిరి బౌద్ధ క్షేత్రానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు .నియోజకవర్గంలోని అనేక అంతర్గత రహదారులు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా లేదని వెంటనే రహదారుల నిర్మాణం పూర్తి చేసి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ప్రజలకు బియ్యం ఉచితంగా ఇచ్చేది మాత్రం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు ,గాజుల మహేందర్ ,మండల ప్రధాన కార్యదర్శి సంక్రు నాయక్ ,పూసపల్లి శ్రీనివాస్ ,పొడేటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# తాహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు మాయం

## పైసలు ఇస్తే పదిలం లేకుంటే మాయం

నాగారం జూలై 12 ప్రభాత వార్త

నాగారం మండల కేంద్రంలో నీ తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫామ్స్ మాయమవుతున్నాయని మండల ప్రజలు దరఖాస్తుదారులు మండిపడుతున్నారు.కుటుంబ సభ్యులు నిర్ధారణ జనన ధ్రువీకరణ దరఖాస్తు లు విద్యార్థుల చదువుల నిమిత్తం ఆదాయ ధ్రువీకరణ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల కొరకు అప్లై చేసుకోనీ మీ సేవ లో ఆన్లైన్ చేయించుకొని తహసిల్దార్ కార్యాలయం లో వచ్చి చూడగా దరఖాస్తు లు మయమవుతున్నాయి. దీంతో ప్రజలు దిక్కు తోచని పరిస్థితిలో మళ్ళీ మీ సేవ కు వెళ్లి మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పైసలు ఇస్తే మాత్రం దరఖాస్తు జాగ్రత్తగా ఉంచుతున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు.పైసలు ఇవ్వని వారి దరఖాస్తులు మాత్రం గాలికి వదిలి వేస్తున్నారు అని ప్రజలు వాపోతున్నారు.గతం లో పని చేసిన ఆర్ ఐ, ఎం పి ఎస్ వో లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి వందల సంఖ్యలో దరఖాస్తులను తమ వద్ద ఉంచుకొని ఇబ్బందులకు గురిచేసినారని తహసిల్దార్ కార్యాలయం లో అసలు ఏమి జరుగుతుందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

## యాదయ్య కుటుంబానికి అండగా నిలిచిన అశోక్ రెడ్డి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 12

ఇటీవల ఔరవాణి గ్రామంలో అనారోగ్యంతో నారబోయిన యాదయ్య మరణించిన విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి వారి కుటుంబాన్ని ఫోన్ కాల్ ద్వారా పరామర్శించి వారికి కుటుంబానికి ఆర్థిక సహాయంగా చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరుడు రామ్ రెడ్డి, నడిగోటి శేఖర్, ముక్కాముల నాగరాజు, సింగం నర్సింహా చేతులమీదుగా రూ.10000/-పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలను అందిస్తామని భరోసా కల్పించారు. శివరాత్రి మైపాల్, ముక్కాముల ముత్యాలు, కల్లూరి రాజేందర్, కన్నెబోయిన సైదులు, దోటి యాదయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భూ భారతి ఫిర్యాదులను పరిష్కరించాలి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 12 ప్రభాతవార్త

భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల ఫిర్యాదులను పారదర్శకంగా విచారణ చేపట్టి పరిష్కరించాలని చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి సూచించారు. శనివారం నారాయణపురం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతి సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన అంశాలపై అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిటి మమత, సీనియర్ అసిస్టెంట్ జానయ్య, ఆర్ఐ జుబేర్, పాండు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలను తొలగించాలి

గుండాల ,జూలై 12 ప్రభాతవార్త: :

అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలని మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శనివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు . ఆరుగాలం చెమట ఒడ్చి పండించే వ్యవసాయ రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు . గత వాన కాలంలో రైతులకు రైతు భరోసా నిధులను ఇవ్వకుండా ఎగవేసిన ప్రభుత్వం కనీసం యాసంగి సీజన్ లో పట్టాదారు పాస్ పుస్తకంలో పేర్కొన్న విస్తీర్ణం మేరకు రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా అన్నదాతల ఉసురు పంచుకుందన్నారు .రుణమాఫీ పథకంలో ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో కనీసం 50 వేల రుణాలను మాఫీ చేయలేని దుస్థితికి దిగజారిందని ఆయన ఆరోపించారు. వ్యవసాయ రైతాంగానికి సరఫరా చేసే విద్యుత్తు సరఫరాకు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏబీ స్విచ్లు లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో అన్నదాతల నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-జిల్లెల్లలో 26 ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ**

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలు ఎంపీడీఓ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. లబ్దిదారులు వారికి కేటాయించిన ఇండ్లలోకి వెంటనే వెళ్ళాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాళ్లపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పీడీ హౌసింగ్, ఎంపీడీఓను అభినందించారు.మట్టి కోసం ఆందోళన చెందవద్దుమట్టి కోసం లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ గ్రామంలోని చెరువు, తమకు సంబంధించిన పొలంలో ఉన్న మట్టిని



వినియోగించుకునేందుకు గ్రామ పంచాయితీ కార్యదర్శి ద్వారా తహశీల్దార్ కు తెలిపితే ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ఆ మట్టిని గృహ నిర్మాణ అవసరాలకువినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కెకె.మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, వైస్ చైర్మెన్ నర్సింగం, పీడీ హౌసింగ్ శంకర్, డీపీఓ షర్ఫుద్దీన్, ఎంపీడీఓ లక్ష్మీ ణారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి

**❖పదవి లేకున్నా సేవే లక్ష్యంగా పనిచేస్తా**

**❖కాంగ్రేస్ పార్టి నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ఎలాంటి పదవి లేకున్నా సేవే లక్ష యంగా స్వర్ణకారులకు అండగా ఉంటానని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మెట్పల్లిలో విధిత్ రెడ్డి గార్డెన్ లో శుక్రవారం రాత్రి జరిగిన మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం నూతన అధ్యక్ష,కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వర్ణకారులకు వృత్తిపరంగా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని, పరిష్కారానికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానన్నారు.అలాగే స్వర్ణకార సంఘం సేవా భవనానికి నిధులు మంజూరు చేయాలని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ జువ్వాడికి విన్నవించగా..తప్పకుండ నిధుల మంజూరు చేయిస్తానని అన్నారు. అర్హులైన స్వర్ణకార కుటుంబాలకు ప్రభుత్వపరంగా వచ్చే పథకాలతో లబ్ధి చేకూరేలా చూస్తానని, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని, స్వర్ణకారులలో స్థలం ఉండి ఇల్లు లేని వారుంటే తప్పకుండా మంజూరు చేయిస్తానని,న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందు ఉంటానని చెప్పారు.అనంతరం అధ్యక్షుడిగా బిజ్జారపు నవీన్, ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడి గాలిపెల్లి నాగరాజు, కోశాధికారిగా ఇల్లెందుల ఉదయ్, సహాయ కార్యదర్శిగా తొగిటి నరేష్ లచే



ఎన్నికల అధికారులు బిజ్జరపు మురళి,ఏలేశ్వరం నాగభూషణం,తోగిటి శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేయించగా..వీరితోపాటు,కార్యవర్గ సభ్యులు తిప్పవరం అశోక్, నాంపల్లి పవన్ , ఇల్లెందుల నరేష్, తుమ్మనపల్లి మారుతిల కు ధ్రువీకరణ పత్రాలు అందచేశారు.నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను జువ్వాడి నర్సింగరావు తో పాటు,స్వర్ణకారులు,బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో..స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి,మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం తాజా మాజీ అధ్యక్ష కార్యవర్గం నాంపల్లి మారుతి,వంగల మహేందర్, బిజ్జరపు భూమేశ్వర్,గన్నారపు కిషన్,శ్రీధర్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి,కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జారపు శ్రీనివాస్,సీనియర్ జర్న లిస్ట్ కోటగిరి దశరథం,కాంగ్రేస్ నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి,జెట్టి లక్ష ్మణ్, మెటుపల్లి సిల్వర్ జువెల్లర్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగిటి రమేష్,ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమల్,ఉపాధ్యక్షుడు బిజ్జరపు రఘునాథ్,స్వర్ణకార సంఘం కార్యదర్శి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు శ్రీపాద సతీష్,కోశాధికారి మల్యాల శేఖర్, సహాయకార్యదర్శి కలికోట లక్ష ్మణ్,జగిత్యాల, కోరుట్ల,రాయికల్, ఖానాపూర్ బులియన్ అధ్యక్షులు మురళి,బిజ్జరపు శ్రీనివాస్,శ్రీనివాస్, వెంకటాద్రి, స్థానిక స్వర్ణకార సంఘం,వ్యాపార సంఘం నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి.. 79.50లక్షల నిధులు..

కమలాపూర్, ప్రభాతవార్త:



కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పనుల కోసం 79.50 లక్షల నిధులు మంజూరు చేయడం సంతోషకరమని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ యార్డులో చైర్పర్సన్ చాంబర్, మీటింగ్ హాల్ లేకపోవడం వల్ల రైతులు, హమీలీలు, అడ్తిదారులు ఇబ్బందులకు గురువుతున్నారని సిబ్బందికి నిర్మించిన కార్యాలయంలోనే మార్కెట్ కమిటీ కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని మార్కెట్ చైర్పర్సన్ ఝాన్సీరాణి అన్నారు. 15ఎకరాల పరిధిల కల్గిన మార్కెట్ చుట్టూ ఉన్న ప్రహారీగోడ కొంత భాగం వరదల వల్ల కూలిపోయిందని, మార్కెట్ యార్డులో మౌలికసదుపాయాలు లేక రైతులు, హమీలీలు, అడ్తిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సిఫారసు మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుల చొరవతో నిధులు మంజూరు అయ్యాయని ఆమె తెలిపారు. ఈ నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రులకు, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్లకు మార్కెట్ పాలకమండలి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మార్కెట్ చైర్పర్సన్ ఝాన్సీరాణికి అభివృద్ధి పనుల నిధుల ప్రొసిడింగ్ కాపీని ప్రణవ్ అందజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## కమలాపూర్లో.. చెక్కుల పంపిణీ..

కమలాపూర్ మండల కేంద్రంలో 8లక్షల47వేల500 విలువ చేసే 26 చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చే చెక్కుల విషయంలో ఎమ్మెల్యే కౌశిక్రెడ్డి రాజకీయం చేస్తున్నాడని ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. కళ్యాణలక్ష్మి చెక్కులు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో డేట్లు అయిపోయిన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నాడని, చెక్కులు పంచకుండా ఎమ్మెల్యే కౌశిక్ ఏం పనిచేస్తున్నాడని ఆరోపించారు. లబ్దిదారులు ఎవరు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని, అధికారులకు ఇప్పటికే మాట్లాడామని, వారికి మరల రీవాలిడేషన్తో చెక్కులు ఇస్తామని అన్నారు. చెక్కుల విషయంలో ఇలానే చేస్తే మా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు సమయానికి చెక్కులు పంపిణీ చేస్తామని ప్రణవ్ తేల్చిచెప్పారు.

## కమలాపూర్ కాంగ్రెస్లో గ్రూపులు లేవు..

కమలాపూర్ కాంగ్రెస్లో గ్రూపులు లేవని, అందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులేనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఎవ్వైన సమస్య ఉంటే పార్టీ ఇంచార్జిగా తన దగ్గరికి తీసుకువస్తే పరిష్కరిస్తానని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్, శోభన్బాబు, మనీష్, కృష్ణ, విజేందర్లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహం ప్రారంభం

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహాన్ని శనివారం రోజు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు ఈ సందర్భంగా వీర్నపల్లి మండల కేంద్రంలో ఉన్న మిగులు రహదారి బ్రిడ్జ్ పనులను పరిశీలించారుఅనంతరం రంగంపేట గ్రామ శివారులో ఉన్న జంపన్న చెరువును సందర్శించి,పూడిక తీసి,నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఇ జీ ఎస్ పనులలో అభివృద్ధి చేసి,మోలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా యువజన క్రీడాల అధికారికి సూచించారు.ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి గితే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్,భూత శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ మల్లేశం,తహశీల్దార్ ముక్తార్ పాషా,మండల ప్రత్యేక అధికారి జిల్లా యువజన క్రీడల అధికారి రాందాస్,ఎంపీడీవో అబ్దుల్ వాజిద్, మండల యూత్ అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు



కరీంనగర్ వార్త

# కాకతీయ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**

నగరంలోని కట్టరాంపూర్ కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలు చాలా అంగరంగ వైభవంగా నిర్వహిం చుకోవడం జరిగింది. ఈ వేడుకలను కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, హరి శంకర్,ఆకుల నర్మదా నరసన్న ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారి విగ్రహానికి, చిత్రపటానికి పూల మాలవేసి ప్రారంభించడం జరిగింది. బోనాల పండుగ విశిష్టత గురించి పాఠశాలలో నిర్వహించి నటువంటి వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ముఖ్య అతిథులు చేతులమీదుగా అందించడం జరిగింది.పాఠశాల నుండి భగత్ నగర్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు విద్యార్థిని విద్యార్థుల నృత్య ప్రదర్శనతో ఒక ర్యాలీగా వెళ్లి పెద్దమ్మ తల్లికి బోనాలు మొక్కులు సమర్పించడానికి ర్యాలీ ప్రారంభించడం జరిగిం దనీ స్కూల్ యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలను పిల్లలకు నేర్పిం చేందుకు



వేడుకలు నిర్వహించినట్టు తెలిపారు. అలాగే భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను తల్లిదండ్రులు పిల్లలకు నేర్పించాలని తెలిపారు. ప్రతి పండుగ వెనుక అర్థం, పరమార్థం సమాజహిత ప్రకృతి పరిరక్షణ ఇమిడి ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గున్నాల అర్చన,పెద్ది సందీప్, అధ్యాపక బృందం,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా

## టిప్పర్ పట్టుకున్న చిగురుమామిడి పోలీసులు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మానుపాడు సమ్మయ్య, శ్రీకాంత్ లు అక్కన్నపేట మండల వారి టిప్పర్ ను శనివారం రోజున చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లో పోలీస్ వారి వాహనాల తనిఖీ లో భాగంగా ఆపి అనుమతి పత్రాలు ఇవ్వాలని అడగగా, వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండానే యథేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నట్లు విచారణ చేసి వారిని పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించి కేసు బుక్ చేయనైనదని ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి పత్రాలు లేని వారు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా నడుస్తుందన్నారు. కొన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికారికంగా ఇసుక వ్యాపారం చేస్తున్నారు.



లబ్ధిదారుల వద్ద నుండి ఓ రేటు తీసుకొని, ఇసుక ట్రాక్టర్ యజమానులకు ఓ రేటు ఇస్తున్నట్లు, దీనికి పంచాయతీ కార్యదర్శులు కూడా సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి చిగురుమామిడి మండలం లో జోరుగా ఇసుక అక్రమ వ్యాపారం మాత్రం కొనసాగుతుంది.

## నూతన కోర్టు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జడ్జి

**ఓదెల ప్రభాతవార్త.**





ఓదెల మండల కేంద్రంలో నూతన కోర్టును 13 జులై 2025 ఆదివారం ప్రారంభోత్సవం సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టు ను పరిశీలించిన పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత శనివారం పరిశీలించినారు ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ఆదివారం ప్రారంభం కానున్న నూతన కోర్టు ఏర్పాట్లను పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత పరిశీలించారు. శనివారం సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి గణేష్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ఏసిపి కృష్ణ లతో కపై పి0చర్చించారు మండల ప్రభుత్వాలు సమీపంలో ఏర్పాటు కానున్న నూతన కోర్టు ఏర్పాటు పనులను పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి హైకోర్టు జడ్జిలు రానున్న నేపథ్యంలో ప్రత్యేక బంధ బస్తు ఏర్పాట్ల చేశారు కార్యక్రమంలో జడ్జిలు పోలీస్ ఉన్నత అధికారులు అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో కేంద్ర బృందం పర్యటన

**-కొండపల్కల, పచ్చునూర్ గ్రామాలల్లో స్వచ్ఛతపై సర్వే**

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూర్ మండల పరిధిలోని కొండపలకల, పచ్చునూర్ గ్రామాలలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్2025 సంవత్సరం లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సర్వే బృందం సభ్యుల ఆధ్వర్యంలో ఖిఆకా డమీ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ఖి అనే సంస్థ వారు పర్యటించారు. మానకొండూర్ మండలం లోని కొండపల్కల, పచ్చునుర్ గ్రామాలలో అకాడమీ అఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సూపర్ వైసర్ రజిత, రాణి పర్యవేక్షి ంచారు. చెత్త సేకరణ తీరు, పారిశుధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వ సంస్థల పనితీరు అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్డు లో ఎరువుల తయారీ, ప్లాస్టిక్ వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, శుద్ధ మైన తాగునీటి సరఫరా, పచ్చదనం, ప్రభుత్వ సంస్థలు,పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య పరిస్థితి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాల అమలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్కులు కేటాయిస్తూ సర్వే చేపట్టారు. గ్రామంలో 16 నివాస గృహాలను సందర్శించి ప్రజల అభిప్రాయాలను క్రోడీకరించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వడ్లూరి వరలక్షి ్మ, మండల పంచాయతి అధికారి కిరణ్ కుమార్, ఎస్బిఎం జిల్లా కోఆర్డినేటర్ రమేష్, వేణు,పంచాయతి కార్యదర్శులు మహితాబ్, జయరాజు మామిడి శ్రీనివాస్, ఆనంద్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్‌లో విద్యార్థి మాక్ ఎలక్షన్స్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



నగరంలోని కోర జాన్సన్ పాటశాలలో విద్యార్థి మాక్ ఎన్నికలు శనివారం నిర్వహించారు.ముందుగా ఈ కార్యక్రమాన్నీ పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, ర్నారెడ్డి ,సింహాచలం హరికృష్ణ వంగల సంతోష్‌రెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థి ఎన్నికలలో పాల్గొని ఓటు హక్కుని వినియోగించుకున్నారు. స్కూల్ కెప్టెన్,వైస్ కెప్టెన్, గేమ్స్ కెప్టెన్, ,సాంస్కృతిక కెప్టెన్, ,క్రమశిక్షణా కెప్టెన్,వైస్ కెప్టెన్ లని ఎన్నుకోవడానికి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఎన్నికలలో ఓటు హక్కుని వినయోగించుకున్నారు.ఈ సందర్భంగా డైరెక్టరు హరికృష్ణ,సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఎన్నికలు విద్యార్థుల్లో ఎన్నికల పట్ల అవగాహనని, పోటీ తత్వాన్నీ పెంపోధించుకోని నాయకత్వ లక్షణాలను అలవరుచుకుంటారని వివరించారు.అనంతరం పోటిల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## బ్లూబెల్స్ పాఠశాలలో బోనాల పండుగ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



కరీంనగర్ హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంగా సునితా మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా బోనాలు ప్రతి ఆషాఢ మాసంలో గ్రామ దేవతలకు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, మహంకాళి, పెద్దమ్మలకు పసుపు,కుంకుమలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుఖసమృద్ధులు అందరికి కలగాలని ఆకాంక్షి ంచారు.అమ్మవారి వేషధారణతో పోతరాజులు, శివశక్తుల నృత్యాలతో ఊరేగింపు విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు..

## రిజర్వేషన్ల పెంపుతో బీసీల గౌరవాన్ని పెంచిన కాంగ్రెస్

**మల్యాల, ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి బీసీ బిల్లు రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఆమోదం బిల్లును గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం పంపి కేబినెట్ కూడా ఆమోదం తెలపడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శమని స్థానిక కాంగ్రెస్ నాయకులు అన్నారు, శనివారం వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం బహుజనులకు గౌరవం పెంచిందని పేర్కొన్నారు, గత బిఆర్ఎస్ పాలనలో 32 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 కి తగ్గించిందని విమర్శించారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మ్యాక లక్ష్మణ్, బండి రవి గౌడ్, జంగిల్ హనుమంతు ,మర్రి రాజేశం ,బివి రమణ, మిలిటరీ శ్రీనివాస్, గంగారెడ్డి పాల్గొన్నారు

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షకు చివరి తేది జూలై 15

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12:** డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంఎంబిఎ, ఎంబిఎ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది జూలై 15 అని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మరియు డా. బి. ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డా. బొజ్జ అనిల్ కుమార్ తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఎంబిఏ లోగాని, ఎంబిఏ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ లో చేరాలంటే ఐసెట్ లోగాని, ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షలోగాని తప్పని సరిగా అర్హత సాధించాలని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ దరఖాస్తు చేయాలంటే డిగ్రీలో 50 శాతం మార్కులు సాధించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు 45 శాతం మార్కులు తప్పనిసరి. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారు అపోలో హాస్పిటల్ , కిమ్స్, దక్కన్ మెడికల్ కాలేజీలోని ఎంబిఏ హాస్పిటల్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ అడ్మిషన్ పొందవచ్చున్నారు. యూనివర్సిటీలోని జనరల్ ఎంబిఏలో చేరాలన్నా ఈ ప్రవేశ పరీక్ష రాయలన్నారు. వివరాల కోసం యూనివర్సిటీ వెబ్ సైట్ ను సంప్రదించాలన్నారు.ఇతర వివరాల కోసం 9985976156 నెంబర్ కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవనానికి శంకుస్థాపన



**నల్గొండ రూరల్ మండలం, జూలై 12, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని దండంపల్లి గ్రామంలోరూ.8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవనానికి రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు హాజరై శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్లపల్లి రాంరెడ్డి మృతి బాధాకరం

**మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**పెద్ద అడిశర్లపల్లి, 12జూలై ప్రభాతవార్త:** గుడిపల్లి గ్రామానికి చెందిన చట్లపల్లి రాంరెడ్డి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం నాడు హైదరాబాద్ బైరామల్ గూడా లో రాంరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని రాంరెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, గోలి గిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలలో సైంటిఫిక్ టెంపర్ ని పెంచాలి

**జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి**

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12 :** సమాజంలో ఉన్న అనేక పీడనలు తొలగిపోవాలి అంటే శాస్త్రీయ సమాజాన్ని రూపొందించడం ఒకటే మార్గమని దీనిలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, మేధావులు, న్యాయవాదులు, పాత్రికేయులు, యువజనులు, విద్యార్థులు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పనిచేసే వారందరూ కూడా పాల్గొని తమ వంతుగా ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందేటట్లు కృషి చేయాలని తేది 12.7.2025 శనివారం రోజున నల్లగొండ జిల్లా కమిటీ సమావేశంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి తెలియజేశారు. 2025 26 సంవత్సరానికి గాను జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు, అదేవిధంగా జనవిజ్ఞాన వేదిక రూపొందించే మాసపత్రిక చెకుముకి చందాదారులను చేయించడం వంటి కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేశారు. నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాఫెల్ మరియు రాష్ట్ర కమిటీ బాధ్యులు వడ్డిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కనుకుంట్ల విద్యాసాగర్, దగ్గుపాటి విమల, జిల్లా కమిటీ బాధ్యులు మధుసూదన్, గౌతమి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే.. ప్రజల ఆధారణ ఉంటుంది..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా అసిస్టెంట్ ఇంజనీర్‌గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వ, ప్రజల మన్ననలను పొందిన హుజురాబాద్ పట్టణంలోని కట్కూరి మల్లారెడ్డిని శనివారం ఉదయం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన నివాసానికి వెళ్లి పదవి విరమణ పొందిన సందర్భంగా మల్లారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా ప్రణవ్ సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విద్యా, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థలో 30ఏళ్లపాటు విధులు నిర్వర్తించిన మల్లారెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్‌గా పదోన్నతి పొంది సిరిసిల్ల, జగిత్యాల సబ్ డివిజన్ పరిధిలో ఆయన విధులు నిర్వర్తించారు. మంచి సామాజిక కార్యకర్తగా ఆయన హుజురాబాద్ ప్రాంతానికి తెలిసిన వ్యక్తి అని, మరింత ఆరోగ్యంతో హుజురాబాద్‌కు సేవ చేయాలని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, సందమల్ల బాబులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం

*నల్లగొండ, ప్రభాతవార్త జూలై 12 :*



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం చొప్పున రిజర్వేషన్లు కేటాయించాలని తాజా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి దేంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు పోతుందని అన్నారు రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు చేరవేసేందుకు అధికారులు, పార్టీ నాయకులు చేయాలని కోరారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి క్లాక్ టవర్ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 14న నీలగిరికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుని రాక

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12:** బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా నియమితులైన ఎన్ రామచంద్ర రావు ఈనెల 14 జూలై జిల్లా కేంద్రానికి రానున్నట్లు భారతీయ జనతా పార్టీ టూటౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, పట్టణ ప్రధాన కార్యదర్శులు మంగళపల్లి కిషన్, కటకం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలకడం కోసం వెంకటేశ్వర కాలనీ దేవస్థానం వద్దకు రాగలరని అక్కడ నుండి ర్యాలీగా పెద్ద గడియారం మీదుగా చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ వరకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త, బిజెపి బూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు, సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరు తప్పక ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.




## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రంలో కులగణన జరిపించి, బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రి వర్గంలో నిర్ణయం చేయడం పట్ల రాష్ట్రంలోని బిసి బలహీన వర్గాలు సిఎంకు చేతులెత్తి నమస్కరిస్తున్నారని కాంగ్రెస్ నేతలు అన్నారు. గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్‌లో సిఎం రేవంత్ చిత్రపటాలతో మంత్రి పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు సుంకరి రమేష్, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలకు తగిన న్యాయం చేయాలని రాహుల్ గాంధీ సూచనల మేరకు సిఎం రేవంత్‌రెడ్డి 42శాతం రిజర్వేషన్ బిసిలకు ఇవ్వడం చారిత్రాత్మక విజయమన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు తగిన న్యాయం చేసిందని హర్షం వ్యక్తం చేసారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ మరో పాతికేళ్లు ప్రజాపాలన కొనసాగిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, యండి సలీంపాషా, చిన్నింటి నాగేంద్ర, దొడ్డె సదానందం, పాతకాల అనిల్, ఎగిత అశోక్ పాల్గొనగా, హుజురాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్, సందీప్, రాకేష్ రెడ్డి, కుమార్‌యాదవ్, శ్రీకాంత్, రంజిత్‌రెడ్డి, ప్రశాంత్, అజయ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు ఔదార్యం

**సొంత డబ్బులతో కాలువ పూడికతీత**

**కట్టంగూర్, జూలై 12, ప్రభాతవార్త,** మండలంలోని ఐటీపాముల గ్రామంలోని యస్.యల్.బి.సి. కాలువకి సబ్ కాలువ అయినా రసూల్ గూడెం, రామచంద్రాపురం కు వెళ్లే కాలువ హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దగ్గర పూర్తిగా కూలిపోయింది. దీంతో ఇట్టి విషయాన్ని కట్టంగూరు పిఎస్సిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన నూక సైదులు అక్కడికి వెళ్లి వెంటనే సొంత ఖర్చులతో జెసిబిని పిలిపించి పూడిక తీయించారు. పూడిక తీయడంతో కాలువ నీళ్లు వస్తున్నాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో రైతులు చెవుగోని తిరుమలేష్, గోపగోని యాదయ్య, అనంతుల సతీష్, ముక్కెర విజయ్, బొడ్డుపెల్లి శివయ్య, ఇతర రైతులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత

◆ బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

◆ లక్ష్మీ గణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా గోరింటాకు వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మన భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగ ఒక ప్రత్యేకతను కలిగి ఉంటుందని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. లక్ష్మీ గణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీలో గోరింటాకు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మహిళా మణులతో గోరింటాకు వేడుకలో ఆట పాటలతో సందడి చేశారు. వర్షాకాలం ప్రారంభానికి సూచికగా జరిగే ఈ వేడుకలు మహిళల అర్ధనారీశ్వర తత్వాన్ని ప్రతిబింబిస్తూ, సంప్రదాయ పద్ధతులను, సామాజిక విలువలను ముందుకు తీసుకెళ్ళడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ గోరింటాకు పండుగ అనేది తరతరాలుగా వస్తున్న ఒక సాంప్రదాయ ఆచారమని తెలియజేసారు. ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆనవాయితీ వస్తుందన్నారు. గోరింటాకు స్త్రీలకు సహజమైన అలంకరణలా ఉపయోగపడడంతోపాటుగా ఇది చేతులు, కాళ్ళకు ఎరుపు రంగును ఇస్తుందని అన్నారు. దీంతో మహిళలు మరింత అందంగా కనిపిస్తారని అన్నారు. గోరింటాకు చర్మానికి చల్లదనాన్ని ఇవ్వడమే కాకుండా, కొన్ని ఆరోగ్య సమస్యలను కూడా దూరం చేస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పాత తరం నుండి కొత్త తరం వరకు మన సంప్రదాయాలను బతికించేందుకు దోహదపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వీణా, సత్య, వినోద, స్వాతి, శ్రీదేవి, పద్మ, రాధిక, ప్రభ, రాజ్యలక్ష్మి, సంధ్య, శ్రీలత, రమ్య, సౌజన్య తదితరులున్నారు.

# ఉపాధిని కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూత అందించాలి

-స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగు శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కార్పొరేట్ జ్యువెలరీ షాప్‌ల మూలంగా ఉపాధిని కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూత అందించాలని స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చేతి వృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా స్వర్ణకారులు మనుగడను దెబ్బతీసే విధంగా కార్పొరేట్ తరహాలో నూతనంగా జువెల్లరీ షోరూంలు విరివిగా ఏర్పడుతున్నాయని, దీంతో తాము అనాదిగా వస్తున్న కులవృత్తులనే నమ్ముకొని వృత్తిపైనే ఆధారపడిన స్వర్ణకార కుటుంబాలు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిరదని తెలిపారు. చేతి వృత్తిదారులను కాపాడుటకు గాను వెసులుబాటు కల్పించాలని, ప్రభుత్వం వద్ద పెండిరగ్‌లో ఉన్న 5 మెన్ కమిటీ రిపోర్టులను యథాతథంగా అమలు చేయాలని, తమిళనాడు రాష్ట్రంలో ఉన్న విధంగా తెలంగాణలో కూడా వెంటనే స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. జీవో 272ను ప్రతిష్ఠంగా అమలు చేసి అందులో గల లోపాలను సవరించి స్వర్ణకారులపై జరుగుతున్న పోలీస్ వేధింపులను అరికట్టాలని కోరారు. స్వర్ణకార వృత్తి చేస్తూ అకాల మరణం పాలైన స్వర్ణకారులకు రూ.15 లక్షలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని కోరారు. చేనేత, గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న విధంగా పెన్షన్ బీమా సౌకర్యంను, అదేవిధంగా స్వర్ణకారులు 5వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామోజు రాజు, కందుకూరి పెద్దన్న, ప్రకాష్ రావు, కనపర్తి భాస్కర చారి, కొండపర్తి నరహరి, కట్ట నగేష్ కుమార్, కట్ట శ్రీధరాచారి, బొజ్జం పురుషోత్తం, పూసల చంద్రశేఖర్, పూసాల బాలాజీ, సిరికొండ నాగన్న, దేవరకొండ నగేష్, మోదపురం విజయ్, ఉప్పల రామ్మూర్తి, బొజ్జం రవీందర్ చారి, శ్రీరామోజు జగదీశ్వర్, కట్ట శ్రీనివాస్, బెజ్జంకి శ్రీనివాస్, కందుకూరి రామ్మూర్తి, కొండపర్తి బ్రహ్మం తదితరులున్నారు.

# 'వెలుగుల వెనుక' పుస్తక ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం, నవ చేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన, వేల్పుల నారాయణ రాసిన కథా సంపుటి 'వెలుగుల వెనుక' పుస్తక ఆవిష్కరణ, పరిచయ కార్యక్రమం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, రచయిత వేల్పుల నారాయణ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పుస్తకంలో రచయిత వేల్పుల నారాయణ సింగరేణిలో కార్మికుల కష్టాలను, వారి హక్కుల సాధన కోసం నిర్వహించిన పోరాటాలను వివరించారని తెలిపారు. ఈ పుస్తకం కార్మికులు, కవులు, కళాకారులు ఆదరించి చదవాలని వారు పేర్కొన్నారు. ఈ పుస్తక పరిచయ కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్, టిఆర్.సుందర్ రాజ్, ఎజ్జ రాజయ్య, ఎన్.రామక్రిష రావు, పడాల కనకరాజు, బూడిద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మంత్రులకు సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామిలను రెయిన్‌బో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీలారపు రజిత శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెయిన్ బో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీలారపు రజిత మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి, సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని, సంక్షేమ పథకాల అమలులో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# కుటుంబానికి బియ్యం పంపిణి

చెన్నారావుపేట, జులై 12, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామంలోని కొసవాడకు చెందిన మృతుడు కందికొండ రాజు, కుటుంబానికి బిఆర్‌ఎస్ నాయకులు అండగా నిలిచారు. కొసవాడకు చెందిన కందికొండ రాజు అనే కార్మికుడు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. కార్మికుడి మృతిపట్ల బిఆర్‌ఎస్ యువనాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి విచారణ వ్యక్తం చేశారు. తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి, బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, ఉప్పునూతుల రాజు, యశ్వంత్ తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి వార్త

## వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- ఆరోగ్య అధికారిని డాక్టర్ కె.పద్మ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రి ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ సూచించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య సంరక్షణ జాగ్రత్తల గురించి శనివారం ఓసిపి1లో ఉద్యోగులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి తెలియజేశారు. వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున కాచి, చల్లార్చిన నీటిని త్రాగాలని, మాంసాహారం ఎక్కువగా తీసుకోరాదని సూచించారు. ఏదైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రావుల పాపయ్య, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సల్ల శేఖర్, జక్కుల శంకరయ్య, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులున్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యత

- డిఆర్‌డిఓ కాళిందిని

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యతని డిఆర్‌డిఓ కాళిందిని అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు సూచించారు. ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో గల అంగన్‌వాడీ సెంటర్‌ను డిఆర్‌డిఓ సందర్శించారు. అంగన్‌వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి సూచనలు చేశారు. సభ్యులందరూ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే హెల్త్ ఇన్సూరెన్స్ వల్ల అందే ప్రయోజనాల గురించి వివరించారు. ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడీ సెంటర్లు అందించే పౌష్టికహారం, ఆరోగ్య సేవలను సభ్యులకు తెలిపారు.

## గోరింటాకు వేడుక

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని ఆర్‌కె గార్డెన్‌లో దుర్గా నగర్ లేఅవుట్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గోరింటాకు వేడుక చేపట్టారు. మహిళలు ఒకరికి ఒకరు అరచేతిలో గోరింటాకు పెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు తూముల రాజేశ్వర్ రావు, కమిటీ సభ్యులు జక్కుల నారాయణ, పిఎస్.అమరేందర్, పోకల ఆంజనేయులు, బాలసాని స్వామి గౌడ్‌తోపాటు మహిళలు తూముల రమాదేవి, జక్కుల ఈశ్వరీ, పిఎస్. రేఖ, బాలసాని పద్మ తదితరులున్నారు.

# చెడు వ్యసనాలకు ఉజ్వల భవిష్యత్తు నాశనం

### దొంగతనం చేసి పట్టుబడ్డ యువకుడు

### అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఎస్సై నరేష్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** చోటు వ్యసనాలకు లోనై ఒక యువకుడు ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకున్నాడని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఆన్లైన్ గేమ్ కు అలవాటు పడి ఉచితంగా డబ్బులు సంపాదించాలని కోరికతో దొంగతనాల వైపు మరలినాడని అన్నారు పోలీసులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన కోలీపాక మధు కుమార్ అన్న యువకుడు చెడు వ్యసనాలకు బానిసై ఉచితంగా డబ్బును సంపాదించాలనే కోరికతో ఆన్లైన్లో బెట్టింగ్ యాప్ ను వాడుకుంటూ డబ్బు సరిపోకపోవడంతో దొంగతనం చేయాలని సంకల్పించుకున్నాడు ఈ నేపథ్యంలో గ్రామంలోని కొమరయ్య ఇంట్లో ఈనెల 8న పట్టపగలు ఇంటిలో ఎవరూ లేని సమయంలో లోపలికి ప్రవేశించి తాళం వేసి ఉన్న బీరువాను పగలగొట్టి అందులో దాచి ఉన్న ఒక తులం బంగారం 22 వేల నగదును దొంగలించాడు అదేరోజు కొమురయ్య నుండి ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై నరేష్ రెడ్డి తన పోలీస్ బలగాలతో సీసీ కెమెరాల సహాయంతో నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్నారు అతని దగ్గర నుండి నగదును బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు కేసు నమోదు చేసి ఆ యువకుల్ని రిమాండ్ కు తరలించారు యువత మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలి సీఐ ప్రదీప్ కుమార్ రాగంపేట యువకుడు చెడు వ్యసనాలకు లోనై ఆన్లైన్ బెట్టింగులకు



పాల్పడి దొంగతనాలకు పాల్పడిన నేపథ్యంలో సీఐ ప్రదీప్ కుమార్ యువతకు సందేశాన్ని అందించారు నేటి యువత మంచి సత్ప్రవర్తనను కలిగి ఉండాలని కోరారు యువకులు చెడు స్నేహాలను చేయరాదని కోరారు నేరాలు చేస్తే ఎప్పుడైనా పోలీసులకు చిక్కక తప్పదని తెలిపారు ఈ కేసు దర్యాప్తును చాకచక్యంగా చేసిన ఎస్ఐ నరేష్ రెడ్డిని ఏఎస్ఐ సమ్మయ్యను కానిస్టేబుల్ అనిల్ కుమార్ బి శ్రీధర్ ఎండి కలిఫాలను ప్రత్యేకంగా అభినందించారు

# బిసి బిల్లుపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త,



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు మంత్రి మండలి నిర్ణయం కాంగ్రెస్ జెండాలు అంబరాన్నంటిన సంబరాలను జరుపుకున్నారు. ఈనేపథ్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించుటకు ఆర్డినెన్స్ తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బిసి అభ్యర్థులను గెలిపించి నిబద్ధతో పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి గారికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మాజీ ఎంపీపీ వొల్లల కృష్ణాహరి,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్, తొడేటి డేవిడ్,మావురపు రాములు,దుస కైలాషపతి,నేరుమట్ల మల్లేశం,మార్కెట్ డైరెక్టర్స్ ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,పతిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,మారం శ్రీనివాస్,పేరుక శ్రీనివాస్,హన్మంతు రెడ్డి,మచ్చ రమేష్,అనుమాండ్ల సత్యం పెద్ది శ్రీనివాస్,పాలురి ప్రసాద్,కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్ నల్లాల అఖిల్,చన్ పాషా,బండారి రాజేష్,చాంద్ పాషా,నెల్లి సంతోష్ బోడిగె తిరుపతి, పిట్టల వెంకటేష్,నూనె శేఖర్, రవీందర్ రెడ్డి,నూనె చందు, రాజన్నల తిరుపతి,వెల్మ తిరుపతి రెడ్డి ,నరుకుల్ల గంగరాజు,చీకట్ల గంగారాజు, జక్కుల జనార్దన్,జహంగీర్,లీదీ రజాక్ నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు..

# గురుకుల వసతుల తనిఖీ

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకులంలోని వసతులను తనిఖీ చేశాడు ఈ మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన ఆసుపత్రి సిబ్బంది పేరెంట్స్ కమిటీ బృందము గురుకులంలోని వసతులను పరిశీలించారు భోజన వసతులు నీటి నిల్వ వసతులు అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు పరిశుభ్రంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు వ్యర్థాలను డస్ట్ బిన్ లో మాత్రమే వెయ్యాలని కోరారు ఈ సందర్భంగా గురుకులంలోని భోజన వసతులపై సంతృప్తిని వ్యక్తం చేశార్సు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్ స్వాతి పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షులు సంబోజి సునీల్ పాముల రమణ బి రాజేష్ ప్రధాన కార్యదర్శి జవాజి తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ చెర్ర తిరుపతి అనిల్ రాజు మ్యాదరి ఆంజనేయులు తదితరు పాల్గొన్నారు

## మొదటి బహుమతిని గెలిచిన మండల యువ క్రికెటర్లు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 12** సియాన్ యూత్ నల్గొండ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతిని మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన క్రికెట్ టీం గెలుచుకున్నారు. కెప్టెన్. మేడికిరణ్ కుమార్, మేడిహరికృష్ణ, సిరిపంగి మహేందర్, దండు జగన్,ఇంద్రకంటి లింగస్వామి, రాంబాబు, స్వామి, శ్రీను, శివకుమార్, మహేష్, చింటూ, ప్రభాస్, అఖిల్, పాల్గొనడం జరిగింది.మొత్తం టోర్నమెంట్లో 12 టీం లోకి గాను వరుసగా నాలుగు గెలిచి కప్పు గెలుపొందడం జరిగింది.

# యోగ తో మానసిక పరివర్తన

చొప్పదండి ప్రభాతవార్త,



యోగబ్యాసనము చేస్తే మానసిక పరివర్తన చెంది ఆరోగ్యంగా ఉంటామని షెడ్యూల్ కులాల సమీకృత వసతి గృహ సంక్షేమ అధికారి సత్యనారాయణ రాజేశ్వరరావు లు అన్నారు ఈ మేరకు వసతి గృహంలో శనివారం ఉదయం యోగ తరగతులను నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు విద్యార్థులు విద్యార్థి దశ నుండి యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు దీనివలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉంటాయని తెలిపారు శారీరక మానసిక ఉత్సాహం కలుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో వసతి గృహవిద్యార్థులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## రిజర్వేషన్ల పెంపుతో బీసీల గౌరవాన్ని పెంచిన కాంగ్రెస్

మల్యాల, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి బీసీ బిల్లు రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఆమోదం బిల్లును గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం పంపి కేబినెట్ కూడా ఆమోదం తెలపడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శమని స్థానిక కాంగ్రెస్ నాయకులు అన్నారు, శనివారం వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం బహుజనులకు గౌరవం పెంచిందని పేర్కొన్నారు, గత బిఆర్ఎస్ పాలనలో 32 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 కి తగ్గించిందని విమర్శించారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల హ్వార్ష వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మ్యాక లక్ష్మణ్, బండి రవి గౌడ్, జంగిల్ హనుమంతు , మర్రి రాజేశం ,బివి రమణ, మిలిటరీ శ్రీనివాస్, గంగారెడ్డి పాల్గొన్నారు

## మల్యాల బిఆర్ఎస్ అధికార ప్రతినిధిగా అజారుద్దీన్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధిగా మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు అజారుద్దీన్ ను నియమించారు, శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో మల్యాల మండల ముఖ్య నాయకుల సమావేశంలో అజారుద్దీన్ నియమిస్తున్నట్లు ప్రకటించారు, కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ముత్యంపేట, రాంపూర్ తాజా మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి లు, మాజీ ఎంపీపీ శ్రీలత, నాయకులు సామల దేవరాజం, పిట్టల శ్రీనివాస్, గుర్రం మల్లేశం, మిల్కోరి మల్లారెడ్డి, బెజ్జంకి చిన్న దుర్గయ్య, మిట్టపల్లి దశరథ ్న, పాల్గొన్నారు

## కన్యక పరమేశ్వరి ఆలయంలో గోరింటాకు పండగ



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో ఆషాడమాసం ను పురస్కరించుకొని గోరింటాకు పండగ గౌరీ పూజ జరుపుకొని గోరింటాకు అమ్మవారికి సమర్పించి మహిళలందరూ తన అరచేతులకు ధరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తదనంతరం భజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది పిలుపుమేరకు శ్రీ హనుమాన్ భజన మండలి భక్తుడు ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య అనుమండ్ల రాజేశం అనుమంద సుధాకర్ భజన భక్తులు మహిళలు పాల్గొన్నారు

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకం

**- కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు**

వేములవాడ, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని బిసిలకు న్యాయం చేసేందుకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకమని వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వేములవాడ అర్బన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతుందని, ఈ నిర్ణయాన్ని గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేసే బాధ్యత మనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, మాజీ సర్పంచ్ వంగ ప్రదీప్, నాయకులు స్వామి, ఇర్ఫాన్, సునీల్, కాసార్ల అరుణ్ కుమార్, గాలిపల్లి బాబు, శ్యామల రమేష్, బాణాల రాజు, భారత్, అభిలాష్, అరుణ్, మద్దెల నవీన్ తదితరులున్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంటును తక్షణమే విడుదల చేయాలి

నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త



గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చొరవ చూపాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యా సంస్థల్లో సమస్యలు పేరుకుపోయాయని విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యలు పేరుకుపోయాయని, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యల సాధన కోసం కృషి చేయాలన్నారు. నిధులు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే రకంగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై నిఘా పెంచి ఫీజుల నియంత్రణకు పకడ్బంధీ ప్రణాళిక రూపొందించాలని, డివిజన్ కేంద్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ హాస్టల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రధానమైన విద్యాశాఖకు మంత్రిని నియమించుకోవడం కూడా సిగ్గుచేటు అన్నారు. లేని యెడల తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, జిల్లా కమిటీ సభ్యులు సాగర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## యుగేందర్‌కు విప్లవ జోహార్లు

బయ్యారం,జులై12,ప్రభాతవార్త:

బయ్యారం మండల అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్‌లో అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాదగిరి యుగేందర్ సంతాప సభను శనివారం నిర్వహించారు. ఈ సంతాప సభలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రామచంద్ర మురళి, నందగిరి సత్యం, వల్లాల బిక్షం, తూముల నర్సింహారావు, దిడ్డి లింగయ్య, సమ్మక్క, జంగిలి అశోక్, లింగయ్య, సంపత్, వెంకటమ్మ, సాయమ్మ, సుజాతలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ పరిధి శాత్రాజుపల్లె గ్రామంలో అనారోగ్యంతో మరణించిన విక్కుర్తి రాజేశం భౌతిక కాయాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శనివారం సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడిసె సదానందం, ఏనుగు తిరుపతి రెడ్డి, నల్ల సతీష్ రెడ్డి, విక్కుర్తి సాయి గౌడ్, మిట్టపల్లి అనిల్, నల్ల రవి, అయిత వెంకటేశం తదితరులున్నారు.

## నాగారం గ్రామానికి రిఫ్రిజిరేటర్ అందజేత

**-మాజీ జెడ్పిటిసి శ్రీ కుమార్**

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి శనివారం కోనరావుపేట మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీకుమార్ సుమారు లక్ష రూపాయల విలువగల శవపేటిక (రిఫ్రిజిరేటర్) అన్ని కుల సంఘాలు గ్రామ పెద్దల సమక్షం లో వారి అమ్మగారు మరియు వదిన గారు అయిన చెన్నమనేని పద్మావతి మరియు చెన్నమనేని రమాదేవి గార్ల జ్ఞాపకార్థం అందజేశారు. ఈ శవ పేటిక అందజేసిన శ్రీకుమార్ గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకుమార్ గారు మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతో మును ముందు కూడా గ్రామానికి కావలసిన అవసరాలు తీర్చటం లో ముందు ఉంటానని, ఇట్టి శవపేటిక చుట్టు పక్కల గ్రామాల వారు కూడా వినియోగించు కోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి, అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్‌లో ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం

నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త

మండలంలోని లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు సోషల్ సర్వీస్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్‌లో భాగంగా ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ యండి. రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకం తగ్గించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భాగంగా కవర్లకు బదులు కాగితపు సంచులను వినియోగించుకోవాలని ప్రకృతి పరిరక్షణలో భాగంగా తమవంతు బాధ్యతను నెరవేర్చాలని మనం వాడే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, పర్యావరణానికి చాలా హానికరమని, అంతేగాక నీరు, భూమి వాయు కలుష్యానికి దోహదకారిగా పనిచేస్తాయని తెలిపారు. ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి.రియాజుద్దీన్ ఈ రోజు నుండి ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం ఆపి పేపరు బ్యాగులను వాడి పర్యావరణాన్ని కాపాడుతామని ఎన్‌సిసి క్యాడెట్లచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్‌సిసి క్యాడెట్లు ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్ధాలను తెలుపుతూ ఆకట్టుకునేలా చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నాగరాజు, రాజేష్, రవీందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, రాజేందర్, పూర్ణిమ, విజయ్, గౌతమ్, క్రాంతికుమార్, రామ్మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు భవానిచంద్ పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ప్రభాతవార్త కొనరావుపేట:



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు సుమారు 50 మంది నాయకులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకిఆహ్వానించారు ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల సంక్షేమ కోసం ఎన్నో పథకాలు అందించామని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు అండదండలుగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా మాజీ సెస్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజన్నను దర్శించుకున్న హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానాన్ని హైకోర్టు, తెలంగాణ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సిహెచ్.పంచాక్షరి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచనాలతో ఆహ్వానించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాజన్నకు కోడె మొక్కులు చెల్లించారు. ఆలయ నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారి కుటుంబానికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, వేములవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అగ్ర ప్రవీణ్ కుమార్, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.
యకులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో రోడ్లపై వర్షపు నీరు

నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త

పట్టణంలోని ఒకటో వార్డు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నుంచి ఈక నారాయణ ఇంటికి వెళ్లే దారి వర్షంతో సంబంధం లేకుండా ఏడాదంతా నీటితో నిండి ఉంటుంది. దీంతో కాలనీవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఇదిలా ఉంటే ఒకటోవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లకార్సు రమేష్ కాలనీలో ఉన్న సమస్యలను పరిశీలించి శనివారం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోగా మున్సిపల్ కమిషనర్ ఏఈలు కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు స్పందించి నీరు నిల్వ ఉండకుండా సైడు కాల్వలు తీపిస్తామని తెలిపారు. దీంతో కాలనీ వాసులు అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేశారు.

# నోటీసులు ఇవ్వకుండా భూములు ఎలా కొలుస్తారు




మంథని ప్రభాతవార్త

భూములను రెవెన్యూ అధికారులు కొలవాలంటే ముందుగా ఆ భూమి పక్కనున్న రైతులకు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా అలా ఇవ్వకుండా తమకు ఇష్టమైన వారి కోసం భూములను సర్వేలను తీసుకొని వచ్చి ఎమ్మార్వో కొలిపించడం ఏమిటని ఆ గ్రామ రైతులు కారంగుల సురేష్ బడికల సతీష్ లు ప్రశ్నించారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని మండలం నాగారం రెవెన్యూ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 147 లో ఉన్న 12 ఎకరాల భూమిలో మూడు ఎకరాలను పోతారం గ్రామానికి చెందిన జాగిరి సదానందం యాదవ్ కొనుగోలు చేసిన వెంటనే అట్టి భూమిని పక్కనున్న రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మిట్ట మధ్యాహ్నం జాగిరి సదానందం యాదవ్ కారులో వచ్చి ఎలా కొలుస్తారని అన్నారు. మంత్రి మండలంలో అనేకమంది రైతులు అనేక సమస్యల కోసం ఎమ్మార్వో కు దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు ఏ రైతుల భూముల్లో తాసిల్దార్ సర్వే చేయలేదని కానీ కేవలం జాగిరి సదానందం యాదవ్ భూమిని మాత్రమే ఎందుకు కొలువాల్సి వచ్చిందో తెలుపాలన్నారు. పక్కనే ఉన్న బడికల మల్లయ్య, బడికలు ఎల్లయ్య భూములలో వ్యత్యాసాలు ఉన్నాయని అర్జీ చేసుకున్న కూడా ఇప్పటివరకు మోకా ఇంక్వైరీ చేయలేదన్నారు. కేవలం సదానందం భూమిని మాత్రమే కొలిచి తమలాంటి పేద రైతులను పట్టించుకోవడం బాధాకరంగా ఉందన్నారు. తాసిల్దారుగా రైతులందరికీ ఒకే రకంగా చూడాల్సి ఉండగా కొంతమంది రైతులకు సంబంధించిన భూమి శ్రీపాద బైపాస్ లో కోల్పోతుండగా వారికి నాలా కన్వెన్షన్ చేయడం జరిగిందన్నారు. గతంలో రామగుండంలో తాసిల్దారుగా పనిచేసిన సమయంలో సర్టిఫికెట్లను సైతం తారుమారు చేసి ఆ బాధితులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఒక్క సదనం భూమిని ప్రత్యేకంగా కొలవడంలో ఆంతరం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతులు బుద్ధార్థి సత్తయ్య భూపతి నరేష్ ఉన్నారు

# మంథని వార్త



# ఊదరకొట్టే ఉపన్యాసాలు కాదు... అర్హులకు సంక్షేమ పథకాలు ఇవ్వండి

## ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వం నుండి ప్రతి సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని, ఈ ప్రాంతమంతా అభివృద్ధి జరుగుతుందని తెల్లారి లేవగానే ఊదరకొట్టె ఉపన్యాసాలు తప్ప ఈ ప్రాంత ప్రజలకు చేసేది ఏమి లేదని, ఉపన్యానాలు కాదు... అర్హులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ప్రజాపాలన, మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇక జారీ చేయరా అని దినేష్ ప్రశ్నించారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లకు చెందిన ప్రజలు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరిలో నిర్వహించిన ప్రజాపాలన, మీ సేవ కేంద్రాల ద్వారా 11 వేల మంది దరఖాస్తు చేసుకుంటే అధికారులు కేవలం 14 వందల మందికి మాత్రమే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ప్రకటించారని, ఇంకా 9600 మందికి రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం, పౌరసరఫరాల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గతంలో నగర పాలక సంస్థ అధికారులు ప్రజాపాలన పేరుతో హడావిడి చేస్తూ నానా హంగామా సృష్టిస్తూ రేషన్ కార్డులు ఒకటే రోజులో ఇచ్చినట్టు చేశారని ఆయన ఏద్దేవా చేసారు. నగరంలో ఉన్న పేద ప్రజలు రేషన్ కార్డులు లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో అందించిన 7749 దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రభుత్వ ప్రత్యేక యాప్‌లో అఫ్ లోడ్ చేసి సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు ఎందుకు రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీ సేవ కేంద్రాల ద్వారా 3400 దరఖాస్తు చేసుకుంటే 14 వందల మందికి ఇవ్వడం జరిగిందని రెవెన్యూ అధికారులు ప్రకటన చేయడం విచిత్రంగా ఉందని, మొత్తం దరఖాస్తులను విచారణ జరపడంలో అధికారులు వైఫల్యం వల్లే అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు కాలేదని ఆయన ఆరోపించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఉన్న పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని ఆయన ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.




నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాలకుర్తి మండలంలో ఉన్న యూనివర్సల్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరింగల సురేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా నిర్వహించి, పాఠశాలను బంద్ చేయించి విద్యార్థులను ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో శనివారం సెలవును ప్రకటించినప్పటికీ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రెండో శనివారం కూడా విద్యార్థులకు సెలవు దినాన్ని ప్రకటించకుండా స్కూల్ నడిపించడం సరైంది కాదని వారు మండిపడ్డారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రెండో శనివారం రోజున సెలవు ఉన్నప్పటికీ కూడా నిబంధనలకు విరుద్ధంగా యూనివర్సల్ ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తున్నారని, దీనిపై సమాచారం కొరకు డీఈఓకి కాల్ చేసినప్పటికీ కూడా స్పందించకపోవడంలో ప్రైవేట్ పాఠశాలలకు డిఈఓకి ఎంత చక్కటి అనుబంధం ఉన్నదో స్పష్టంగా కనబడతుందని అన్నారు. ఇప్పటికైనా సెలవు దినం రోజున పాఠశాలను నిర్వహిస్తున్న వారిపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా చిరుమిల్ల రాకేష్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పు శివకుమార్, బోయిని మనోజ్ ఆధ్వర్యంలో టిఎస్ టిఎస్ మాజీ ౘైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ చిరుమిల్ల రాకేష్ మరెన్నో పుట్టినరోజు రోజులు జరుపుకోవాలని, నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సెలర్లు పెద్ది వెంకటేస్, పస్తం హనుమంతు, పెంచాల శ్రీధర్, పుదారి శేఖర్, స్వామి, సింగిల్ విండో ౘడెరెక్టర్ మేకల కుమార్, రాష్ట్ర నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమరయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వైద శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి, విద్యాసాగర్, పెంచాల శ్రీకాంత్, గోవర్ధన్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, వంశీ, వేముల నాగరాజు, కుక్క మనోజ్, రాజు, సుమన్ తదితరులున్నారు.

## క్రెచ్ సెంటర్ ఏర్పాటు పనులను పరిశీలించిన అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న క్రెచ్ సెంటర్ (చిన్నారుల సంరక్షణ కేంద్రం) ఏర్పాటు పనులను అధికారులు శనివారం పరిశీలించారు. జిఎం కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల చిన్నారుల గురించి బెంగ అక్కర్లేకుండా ఉద్యోగం చేసే మహిళలు పిల్లల ఆలనాపాలనా చూసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని యాజమాన్యం గుర్తించి, పని ప్రదేశాల్లో క్రెచ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహణ విషయంలో పురుషులతో పోలిస్తే మహిళకు కొన్ని సవాళ్లు ఎదురవుతాయని, ఇంటి బాధ్యతలు చూసుకోవాలని, పిల్లల ఆలనాపాలనా వారి మీదనే ఉంటుందని, వీటన్నింటిని చూసుకుంటూనే ఉద్యోగం చేయాల్సి ఉంటుందని, పిల్లలు కాస్త పెద్దవాళ్లు అయితే పర్లేదు కానీ, నెలల పిల్లలు ఉన్న తల్లులకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం కత్తి మీద సాము లాంటిదేనని తెలిపారు. ఇంట్లో పిల్లలను చూసుకునే వారు ఉంటే పర్లేదని, లేదంటే ఉద్యోగం మానేయాల్సిన పరిస్థితి తలెత్తుందని, ఈ సమస్యను పరిష్కరించడం కోసం సింగరేణి ఆర్జీ 1 యాజమాన్యం ఈ క్రెచ్ సెంటర్ ఏర్పాటు చేయటం మహిళా ఉద్యోగులకు ఒక గొప్ప వరం లాంటిదని తెలిపారు. త్వరలో ఈ కేంద్రం పనులు పూర్తి చేసుకొని జిఎం చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 ఎస్ఓటూజిఎం ఆంజనేయప్రసాద్, డిజిఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, డిజిఎం సివిల్ వరప్రసాద్ తదితరులున్నారు.

## విత్తన బంతుల తయారీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మంజు అబాకస్ అకాడమీ ఆధ్వర్యంలో విత్తన బంతుల తయారీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. సేవ్ నేచర్, సేవ్ ఫ్యూచర్ నినాదంతో వనజీవి రామయ్యని ఆదర్శంగా తీసుకొని మొక్కలు పెంచాలని, అబాకస్ విద్యార్థులతో విత్తన బంతుల తయారీ కార్యక్రమం నిర్వహించినట్లు మంజు అబాకస్ అకాడమీ నిర్వహకురాలు మంజు తెలిపారు. ఈ విత్తన బంతులలో జామ, సపోఆట, నారింట వంటి పశుపక్షాదులకు ఉపయోగపడే విధంగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విత్తన బంతులను ఓబి డంపు యార్డ్‌లో వేయడం జరుగుతుందని చెప్పారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నియమిత్కులైన ఎన్.రామచంద్ర రావును హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ శనివారం కలిశారు. శాలువా కప్పి, పూలబొకే అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. రాజకీయ పరిస్థి తులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సొమారపు లావణ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట శివాజీ, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపల్లి రవీందర్, మాజీ జిల్లా కార్యదర్శి మహోవాది రామన్న, మాజీ మండల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ దాసరి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్, నాయకులు తదితరులున్నారు.

## పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు పూర్వక ప్రాథమిక విద్యతోపాటు పోషకాహారం అందించడం జరుగుతుందని, ఐదేళ్లలోపు పిల్లలందరిని తప్పనిసరిగా కేంద్రాలకు పంపాలని అల్లూరు ఎస్టీ కాలనీ 1 అంగన్‌వాడీ టీచర్ ౘశైలజ అన్నారు. శనివారం అమ్మ మాట అంగన్‌వాడీ బడిబాట నిర్వహించారు. చిన్నారుల చిరునవ్వులకు చిరునామాగా అంగన్‌వాడీ కేంద్రాలు నిలుస్తున్నాయని చెప్పారు. చదువు, పోషకాహారంతోపాటు ఆరోగ్య సంరక్షణ అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్నామని అన్నారు. అందుకే పిల్లలందరినీ అంగన్‌వాడీలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు కల్పన, సరస్వతి, స్వప్న, సారమ్మ తదితరులున్నారు.

# సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

పెగడపల్లి, ప్రభాతవార్త:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి తీర్మానం చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపించిన సందర్భంగా టీపీసీసీ పిలుపు మేరకు శనివారం పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్,, వైస్ చైర్మన్ సుర కంటి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్ ,ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్ ,సందీ మల్లారెడ్డి,, బండారి శ్రీనివాస్ మండల నాయకులు కడారి తిరుపతి, పూసల తిరుపతి ,సింగసాని స్వామి, చెట్ల కిషన్,మండల బీసీ సంఘం అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్, వడ్లూరి ప్రవీణ్ కుమా,ర్ మందపల్లి అంజయ్య



,ఆకుల విష్ణు ,లింగంపల్లి మహేష్ ముద్దుగాంటి పవన్ రెడ్డి ,దీకొండ మహేందర్ శ్రీరామ్ అంజయ్య ,కృష్ణ హరి, బొడ్డు రమేష్ ,పటేల్ సత్యనారాయణ రెడ్డి, సుంకరి రవి ,మాడిశెట్టి లక్ష్మీనారాయణ తదితరులి పాల్గొన్నారు.

## ఉనికిని కాపాడుకునేందుకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అనవసరపు ఆరోపణలు

### - కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని ప్రజల్లో ఉనికిని కాపాడుకునేందుకే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అనవసరపు ఆరోపణలు, విమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ ప్రేమ జంట వ్యవహారానికి సంబంధించి పోలీసులు విచారణలో భాగంగా వెళ్లిన ఘటనలో బిఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులతో దురుసుగా ప్రవర్తించి, వాగ్వాదానికి దిగగా, ఆ వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారని, ఆ వ్యవహారాన్ని కూడా మంత్రి శ్రీధర్‌బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులపై రుద్దడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పుట్ట మధూకర్ ఎందరో కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టించి, హింసించి, భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. పుట్ట మధు అనుచరుడైన బిఆర్ఎస్ కార్యకర్త పోలీసులతో ప్రవర్తించిన వీడియోలు



మంథని ప్రజలందరూ చూసి చీదరించుకుంటున్న కేవలం ఉనికి కోసమే మంత్రి, ఆయన కుటుంబంపై అర్థరహితంగా పుట్ట మధూకర్ ఆరోపణలు చేస్తున్నారని, దీన్ని సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం తాజా మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ తదితరులున్నారు.

## దివ్యాంగుల హక్కుల కోసం పోరాటం ఆగదు

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్

*మహదేవపూర్, జూలై 12, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం వికలాంగుల హక్కుల కోసం జిల్లా అధ్యక్షులు వంశి గౌడ్ రానున్న తరుణంలో మండలంలో ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేష్ మాదిగ మాట్లాడుతూ.. తమ సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన మాటను మార్చిన క్రమంలో మరో పోరాటంలో సిద్ధం కావడానికి ఆ రోజున మండల కమిటీ నిర్మాణం చేసి వికలాంగులకు రూ.6000 వృద్ధులు, వితంతువులకు 4వేల పింఛన్ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల సమావేశాన్ని ఎన్నుకోవాలన్నారు. మనకోసం పోరాటం చేయాల్సిందిగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పిలుపునిస్తున్నాం అని బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వారికి అండ దండగా ఉంటారని పిలుపునిచ్చారు.

## గంజాయి తాగినా విక్రయించినా కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ

*మునగాల జులై 12 ప్రభాతవార్త*

గంజాయిని తాగినా, విక్రయించినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంజాయిని తాగి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడితే నేరాలు చేస్తారని వాటి నియంత్రణకు పోలీసులకు సహకరించాలన్నారు. గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.పాశ్చాత్య దేశాల సంస్కృతి మన దేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురాలవాట్లను మనకు రుద్దే ప్రయ త్నం చేస్తున్నారని అన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త*

భూనీళా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం నర్సంపేట వెంకటేశ్వరస్వామి ఆలయం నర్సంపేట వారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 110 మంది పరీక్ష చేయించుకున్నారు. తగు రీతిలో అజర హాస్పిటల్స్ వైద్యుల బీపీ షుగర్ జనరల్ చెకప్ చేసి తగురీతిలో ముందులు ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ముడుంబై రామాను జాచార్యులు, ఆలయ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, సభ్యులు దుబ్బ రమేష్, వెంశెట్టి శ్రీనివాస్, రామగోని సుధాకర్, చింతల్ నిరంజన్, సింగిరికొండ రవీందర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల మహాగర్జను విజయవంతం చేయాలి

*మునగాల జులై 12 ప్రభాతవార్త*

వికలాంగుల మహా గర్జన ను విజయవంతం చేయాలని వికలాంగుల జిల్లా అధికార ప్రతి నిధి పేరెల్లి. బాబు కోరారు ఈనెల 14న జివి మాల్ లో జరిగే వికలాంగుల మహాగర్జనకు వికలాంగులు ఐక్యంగా తరలిరావాలన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతును తెలపాలన్నారు. ఈ నెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు కార్యకర్తలు చేయూత పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు వికలాంగులు బీడీ కార్మికులు గీతా కార్మికులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## టిడిపి అర్బన్,రూరల్ కమిటీలు ఏకగ్రీవం

*మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ జిల్లా అర్బన్, రూరల్ కమిటీలను స్థానిక పద్మశాలి భవన్‌లో శనివారం కొండపల్లి రాంచందర్‌రావు అధ్యక్షతన రాష్ట్ర పరిశీలకులు యానాల అనంతరెడ్డి పర్యవేక్షనలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిడిపి పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా తాల్ల శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ధర్మపురి వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త:



ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం సందర్భంగా ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సుమారు 100.మందికి జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టామని,ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు మామిడాల రవీందర్ సర్జారావు,పప్పుల శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్ , ఒజ్జల మోహన్, కట్ట శ్రీహరి, రంగ హరినాథ్ ,రాపర్తి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తూ కేసులు పెట్టిస్తున్న మంత్రి

### - బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.

మంత్రి శ్రీధర్‌బాబు బిఆర్ఎస్ నేతలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తూ కేసులు పెట్టిస్తున్నారని బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపిలు అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావులు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఓ ప్రేమ జంట పెళ్లి విషయంలో రామగిరి, పెద్దపల్లి ఎస్ఐలు వ్యవహరించిన తీరు ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇద్దరు మేజర్లు వివాహం చేసుకుంటే పోలీసులకు వచ్చే నష్టమేంటని ప్రశ్నించారు. ఈ విషయంలో బిఆర్ఎస్ నేత పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం వెనుక మంత్రి కుట్రలో భాగమేనని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్టించడానికి బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, మంత్రి ఉన్నాడనే అత్యుత్సాహంతో పోలీసులు కూడా ప్రతిపక్ష నాయకులపై కేసులు బనాయిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కెసిఆర్, కెటిఆర్‌లను తిట్టడమే పనిగా పెట్టుకొని అభివృద్ధిని మరిచారని, అక్రమ కేసులు పెట్టడం మానుకొని హామీలను, గ్యారెంటీలను అమలు చేయలేకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రమేష్


*చెన్నారావుపేట, జులై 12, ప్రభాతవార్త*

చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ ఎన్నికయ్యారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు. అలాగే మండల వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మొగిళి వెంకటరెడ్డి, తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షులుగా గుగులోతు ఈర్యానాయక్, పెరుమాండ్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఆవుల రాములు, కార్యదర్శులుగా భూక్య మోహన్, చెవ్వ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా మాదారపు చరణ్, కోశాధికారిగా చిప్ప లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. అలాగే నెక్కొండ మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు ననెబోయిన రమేష్‌యాదవ్ ఎన్నికయ్యారు.

# నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా..

## ◆అభివృద్దే మా లక్ష్యం.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



హుజురాబాద్ నియోజకవర్గ అబివృద్దే తన ధ్యేయమని, ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారానికి తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ తన అనుచరులతో ఇల్లిలు తిరుగుతూ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి సమస్య వచ్చిన అది తన కుటుంబ సమస్యగా పరిగణలోకి తీసుకుని, వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని, నా దృష్టికి రాని సమస్య ఎద్దైన ఉంటే దానికి ఆలస్యం జరుగుతుందే తప్ప. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు ఈ సొమ్ము కొంత మనోబలాన్ని చేకూరుస్తుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. అటు తెలంగాణ రాష్ట్రంలో, ఇటు హుజురాబాద్ నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలతో నిండిన బలమైన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, బిఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడ కష్టాల్లో ఉంటే వెంటనే అండగా నిలుస్తానని, మా పార్టీకి కార్యకర్తలే ప్రాణమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఒల్లాల రవి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కౌశిక్ అందజేసారు. ప్రమాదవశాత్తు అనారోగ్య కారణాల వల్ల ఎక్కడ కార్యకర్త మృతి చెందిన ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నామన్నారు. జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని మాచనపల్లి, జగ్గయ్యపల్లి, అంకూషాపూర్, కోరపల్లి, బిజిగిరీషరీఫ్, వావిలాల, నగురం, నాగారం, ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి, టేకుర్తి, మల్రివానిపల్లి, మల్యాల, లక్ష్మాజిపల్లి, కనగర్తి, ఇల్లందకుంట గ్రామాలలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటింటికి సుడిగాలిలా తిరుగుతూ లబ్దిదారులకు అందజేసారు. జమ్మికుంట పట్టణంలో 19మంది లబ్దిదారులకు 6లక్షల20వేల రూపాయల విలువ గల చెక్కులు అందజేయగా, మండల పరిధిలోని గ్రామాలలో 13మంది లబ్దిదారులకు రెండు లక్షల 31వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా అందజేసారు.

### ◆ తులం బంగారం ఎమైంది..?

అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ఆర్థిక సహకారంతో పాటు ప్రతి ఆడపడుచు పెళ్లికి తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 18మాసాలు గడిచిన ఎక్కడ రాష్ట్ర వ్యాప్తంగా 18 తులాల బంగారం ఇవ్వలేదని, మీరు చెప్పిన పథకం ఎమైందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వాన్ని సుటిగా ప్రశ్నించారు. ఆచారణకు సాధ్యపడని హామీలు ఇచ్చి, అడ్డదారిలో అధికారంలోకి వచ్చారని కౌశిక్‌రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు నిలిపివేయడం వల్ల రైతులు సాగునీటి కొరతతో బాధపడిపోతున్నారని, ఇప్పటికి రైతు భరోసా అందరికి చేరడం లేదని, ఉచిత బస్సు పై ప్రభుత్వం ప్రకటనలు చేసారేతప్ప.. బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికులు నిత్యం నరకయాతన పడుతున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే.. అక్రమ కేసులు అరెస్టులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపోరాటాలను అనిచివేస్తుందని దీనితో విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌కు ప్రజలు గట్టి బుద్ది చెబుతారని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, డిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యానారయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పొడేటి రామస్వామి, మాజీ జమ్మికుంట వైస్ ఎంపిపి చుక్క రంజీత్‌కుమార్, నాయకులు పోల్సాని మనోహర్‌రావు, తోట లక్ష్మణ్, తిరుపతిరావు, పర్లపల్లి రమేష్, గుల్లి మొగిలి, పొనగంటి రాము, పొనగంటి శ్రీలత, పొనగంటి శ్రీధర్, యేబూషి ఆర్యన్ కౌశిక్, గాజుల భాస్కర్, జవ్వాజి కుమారస్వామి, జానీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

◆ పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

◆పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మంగపేట, కునారం, గంగారం, పందిళ్ళ గ్రామాల్లో శనివారం 1 కోటి 87 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలు, ఇన్ఫ్రాస్టక్చర్ ప్రత్యేక మరమ్మతుల నిర్మాణాలను, పందిళ్ళ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సైన్స్ ల్యాబ్ నూతన భవనాన్ని ప్రారంభించారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి ప్రొసిడిరగ్స్ అందజేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా కునారం, గంగారం గ్రామాల్లో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సంవత్సరాల లోపే పది సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద తరుగు పేరా దోపిడీ చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక రెండు లక్షల లోపు రుణమాఫీ జరిగిందని అన్నారు. రుణమాఫీ విషయములో ఏమైనా అనుమానాలు ఉంటే మీ మీ గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో రుణమాఫీ రైతుల పేర్లు, ఎంత రుణమాఫీ జరిగిన విషయాన్ని గోడ ప్రతులు అంటించడం జరిగిందని అన్నారు. రుణమాఫీ విషయములో గగ్గోలు పెట్టే ప్రతిపక్ష నాయకులు రుణమాఫీలో వారి పేర్లు ఉండడంతో ప్రస్తుతం నోరు మూసుకున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయక్కులైన బావా బామ్మర్దులు లేనివి కల్పించి ప్రజలు మధ్య పెట్టే పనిలో పడ్డారని, వారి మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజాన వేన సదయ్య, మాజీ సర్పంచ్ దొంకేన మొగిలి, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, హౌసింగ్ డిఇ పరమాచారి, ఏఈ వసంత, ఎంపీఓ ఆరిఫ్ తదితరులున్నారు.

# వీర్నపల్లిలో పోలీస్ స్టేషన్ నూతన భవనానికి భూమి పూజ

వీర్నపల్లి ప్రభాత వార్త:





రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో శనివారం రోజు మండల ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వీర్నపల్లిలో పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు స్థలం కేటాయించగా అట్టి స్థలంలో భూమి పూజ కార్యకమనికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే హాజరైనారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీర్నపల్లి లో రెండు ఎకరాలలో నూతన పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించడం జరిగిందని తెలిపారు జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న వీర్నపల్లి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ యంత్రాంగం భాధ్యత అని అన్నారు పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వినియోగించుకోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు పోలీసు వ్యవస్థలో అవసరమైన మోలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను నెలకొల్పడం జరుగుతుందని, శాంతి భద్రతలు ఎక్కడ అదుపులో ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని జిల్లా ఎస్పీ అన్నారు శాంతిభద్రతలను పర్యవేక్షి ంచడంలో ప్రజలు భాగస్వామ్యమైతే రక్షణ వ్యవస్థ మరింత పటిష్టంగా ఉంటుందని వీర్నపల్లి మండల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో నూతన హంగులతో పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందని మాట్లాడారు ఈకార్యక్రమంలో కె. కె మహేందర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు లక్ష్మణ్, రమాకాంత్, ఎల్లగౌడ్, రాహుల్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎమ్మార్వో ముక్తార్ పాషా, ఎంపీడీఓ అబ్దుల్ వాజీద్, ప్రజాప్రతినిధులు భూత శ్రీనివాస్, బొంగు తిరుపతి, భూక్య సంతోష్ నాయక్, భూక్య మదన్, బానోత్ రాజు నాయక్, దేశారాజు కుమార్, మండేపల్లి రవి, జోగుల కాంతయ్య, పెడతానపెల్లి చంద్రమోళి, గుగులోతు హరిలాల్, లచ్చిరాం, తుడుం రవీందర్, నక్క శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, రాకేష్ గౌడ్, పని శివరామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్ధులకు వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలను శనివారం నిర్వహించారు ఈ మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులలో మార్పులు సంభవించాయని శుభ్రతను పాటించాలని సూచించారు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి ఆసుపత్రి సూపర్వైజర్ జి శ్రీదేవి ఏఎన్ఎం నల్లల పుష్పలత నారాయణరెడ్డి ఆశా వర్కర్లు పద్మ స్వరూప పలురాసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

